RNI : TGMUL/25/A1386

తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 309 పేజీలు - 08 బుధవారం 01 అక్టోబర్ 2025

దుర్గా ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్30: దుర్గా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారంనాడు ఢిల్లీలోని సీఆర్ పార్క్ వద్దనున్న కాలి బరి ఆలయ దుర్గా పూజా మండపాన్ని సందర్శించారు. అష్టమి సందర్భంగా అమ్మవారిని దర్శించి పూజలు జరిపారు. అనంతరం మరో మండపాన్ని కూడా ఆయన దర్శించారు. ప్రధాని వెంట ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా పాల్గొన్నారు.ఢిల్లీలోని మినీ బెంగాల్‌గా చిత్త రంజన్ పార్క్ ప్రసిద్ధి చెందింది. బెంగాలీ సంప్రదాయ రీతిలో ఇక్కడ ఏటా ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు జరుగుతుంటాయి. భారీ మండపాలు, ఫుడ్ స్టాల్స్, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తుంటారు. నగరంలోని వేలాది మంది ఈ మండపాలను దర్శించి పూజల్లో పాల్గొంటారు. ఈ ఏడాది దుర్గా పూజ సెప్టెంబర్ 28న ప్రారంభమైంది. అక్టోబర్ 2వ తేదీ విజయదశమితో ఈ వేడుకలు ముగుస్తాయి.

త్వరలోనే నిజానిజాలు

నన్ను ఏమైనా చేసుకోండి... మా వాళ్లను వేధించవదు

టీవీకే చీఫ్ విజయ్ భావోద్వేగ వీడియో

ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన

త్వరలోనే బాధితులను స్వయంగా కలుస్తానని వెల్లడి

2లో

వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం

కలప, ఫర్నీచర్‌పై 10శాతం సుంకాల విధింపు

తొలి అక్షరం/వాషింగ్టన్, సెప్టెంబర్ 30:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు. ఇటీవల చెప్పినట్టుగానే.. కలప, ఫర్నిచర్‌పై సుంకాల మోత మోగించారు. కలపపై 10 శాతం.. కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలను విధించారు. ఈ సుంకాలు అక్టోబర్ 14 నుంచి అమల్లోకి రానున్నాయి. అమెరికా జాతీయ భద్రత, దేశీయ తయారీని పెంచడంలో భాగంగా ట్రంప్ టారిఫ్‌లను వరుసగా పెంచుతున్నారు. కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్, భారీ ట్రక్కులపై భారీ సుంకాలు విధిస్తానంటూ ఇటీవల డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కలప, కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై సుంకాలు మిగతా2లో...

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది

మరిచారా..?

మీరు చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం

బిఆర్ఎస్ బాకీ కార్డులపై మండిపడ్డ పిసిసి చీఫ్

తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 30: బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన బాకీలకు తమ ప్రభుత్వం ఇప్పుడు వడ్డీలు చెల్లిస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన మంగళవారం మీడియా సమావేశంలో అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేరిస్తే బాకీ కార్డు అంటారా? అని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యమని బిసి రిజర్వేషన్లతో మరోసారి స్పష్టమైందన్నారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయడం తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. బిఆర్ఎస్-బిజెపి కలిసి సంసారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటై ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయని అన్నారు. మిగతా2లో...

జూబ్లీహిల్స్ ఓటర్ల జాబితా విడుదల

తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 30: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం ఎన్నికల కమిషన్ కసరత్తు పూర్తి చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తుది ఓటర్ల జాబితా విడుదల చేసింది. జాబితాను అధికారి సుదర్శన్ రెడ్డి మంగళవారం విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో మొత్తం ఓటర్లు 3 లక్షల 99 వేలు ఉన్నట్లు తెలిపారు. జూలై 1న అర్హత తేదీగా తీసుకుని ఓటర్ల జాబితా సవరణ చేసినట్లు పేర్కొన్నారు. సవరణ అనంతరం జాబితాలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు, 6,106 మంది యువ ఓటర్లు, 2,613 మంది వృద్ధులు , 1,891 మంది దివ్యాంగులు ఉన్నట్లు స్పష్టం చేశారు. కాగా, 139 కేంద్రాల్లో 409 మిగతా2లో...

పూర్వోదయ పథకం కింద ఏపీకి నిధులు కేటాయించండి

- వెనుకబడిన ప్రాంతాలకు ఆ నిధులే కీలకం..
- నిర్మలా సీతారామన్‌కు వివరించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలోని ప్రాజెక్టుల ప్రణాళికలను వివరించిన ముఖ్యమంత్రి
- పోలవరం పురోగతిపై కేంద్ర జలశక్తి మంత్రితోనూ చర్చలు

తొలి అక్షరం/న్యూఢిల్లీ,సెప్టెంబర్30:ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థిక ప్రగతికి 'పూర్వోదయ' పథకం కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మిగతా2లో...

హామీలన్నీ గాలికి

ఎగిరిపోయాయి

- ఇంటింటికీ బాకీ కార్డులు పంచుతాం
- ఎంత బాకీ ఉన్నారో నిలదీయాలి
- స్థానిక ఎన్నికల్లో నిలదీసి అడుగుతాం
- సర్కార్‌పై మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

తొలి అక్షరం/సిద్దిపేట,సెప్టెంబర్30: తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం అన్నారు. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. సిద్దిపేట నియోజకవర్గంలో మిగతా2లో...

అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

దసరా అయినా రూల్స్ తప్పవన్న జిహెచ్ఎంసి కమిషనర్

తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 30: మద్యం, మాంసం ప్రియులకు జీహెచ్ఎంసీ షాకింగ్ న్యూస్ తెలిపింది. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రకటించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే ఆ రోజు దసరా మిగతా2లో...

హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్

తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 30: హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా వీసీ సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు. గత నాలుగేండ్లుగా ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు నిర్వహిస్తున్న సజ్జనార్‌ను.. మూడు రోజుల క్రితం ప్రభుత్వం హైదరాబాద్ సీపీగా బదిలీ చేసింది. ఇప్పటి వరకు సీపీగా ఉన్న సీవీ ఆనంద్‌ను హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా ట్రాన్స్‌ఫర్ చేసింది. దీంతో మంగళవారం ఉదయం సీపీ కార్యాలయంలో ప్రత్యేక పూజల అనంతరం సీవీ ఆనంద్ నుంచి సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు.

సిఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

- శాలువా కప్పి అభినందించిన రేవంత్ రెడ్డి
- ఒత్తిడిని జయించి బ్యాటింగ్ చేశామని వెల్లడి

తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 30: ఆసియా కప్-2025 ఫైనల్ మ్యాచ్ లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ సత్కరించి అభినందించారు. తిలక్ సీఎంకి తన బ్యాట్‌ను బహూకరించాడు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. తిలక్ వర్మ ఈరోజు లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు వెళ్లారు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించారు. అనంతరం తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. జట్టు సభ్యులం అందరం కలిసి టీమిండియా గెలుపు కోసం కృషి చేశాం అని ఆసియా కప్ 2025 ఫైనల్ హీరో, తెలుగు ఆటగాడు తిలక్ వర్మ తెలిపాడు. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై మన దేశాన్ని గెలిపించాలనే మిగతా2లో...

ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ

2లో

త్వరలోనే నిజానిజాలు

తొలి అక్షరం/చెన్నై సెప్టెంబర్ 30: కరూర్ తొక్కిసలాటపై తమిళగ వెట్రి కజగం (టివికె) పార్టీ అధినేత విజయ్ వీడియో సందేశం విడుదల చేశారు. ఘటన జరిగిన తర్వాత తొలిసారి విజయ్ తన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కరూర్ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. నాపై అమితమైన ప్రేమతో ప్రజలు ర్యాలీకి తరలివచ్చారు. త్వరలోనే కరూర్ వెళ్లి బాధితులను పరామర్శిస్తా. మేము ఎలాంటి తప్పు చేయకున్నా మాపై కేసు పెట్టారు. నిజం త్వరలోనే బయటపడుతుంది. ఏం జరిగిందనేది ప్రజలకు వాస్తవాలు తెలుసు. ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ ఎదుర్కోలేదు. నా హృదయం ఆవేదనతో నిండిపోయింది. సిఎం స్టాలిన్ ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్నారా.? స్టాలిన్ కావాలంటే నాపై ప్రతీకారం తీర్చుకోవచ్చు. కానీ, నాపై కోపం.. మా నాయకులపై చూపించవద్దు. కరూర్‌లో ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది. నేను ఎప్పుడూ ఎవరికీ అపకారం తలపెట్టలేదు. మా నాయకులపై కేసులు ఎందుకు పెడుతున్నారు. ర్యాలీ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఊహించని ఘటన జరిగింది. ఇకపై మరింత బలంగా ప్రజల్లోకి వెళ్తాం" అని అన్నారు. సెప్టెంబర్ 27వ తేదీన కరూర్‌లో నిర్వహించిన విజయ్ రాజకీయ ర్యాలీకి పెద్ద ఎత్తున అభిమానులు రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 39 మంది ప్రాణాలు కోల్పోగా.. 83 మందికి పైగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన తమిళనాడు పోలీసులు ఇప్పటివరకూ ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఘటనపై విచారణ పూర్తి అయ్యే వరకూ విజయ్ ఎలాంటి ర్యాలీలు చేయకుండా ఉండేందుకు ఆదేశాలు ఇవ్వాలని బాధిత కుటుంబసభ్యులు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.

వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

విధించారు. అమెరికాలో ఫర్నిచర్ తయారు చేయకపోతే.. భారీ స్థాయిలో సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. చైనాతో సహా ఇతర దేశాల దిగుమతుల కారణంగా.. ఫర్నిచర్ వ్యాపారానికి కేంద్ర స్థానంగా ఉండే నార్త్ కరోలినా దాని ప్రభావాన్ని కోల్పోయిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవలి నెలల్లో అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్న కొన్ని దేశాలు తాజా సుంకాల నుంచి బయటపడనున్నాయి. జాతీయ భద్రతా ముప్పును ఎదుర్కోవడానికి సుంకాలు విధించడానికి అనుమతించే సెక్షన్ 232 ప్రకారం.. సుంకాలను డొనాల్డ్ ట్రంప్ వర్తింపజేస్తున్నారు. ఉక్కు, అల్యూమినియం, ఆటోమొబైల్స్, రాగి సహా ఇతర దిగుమతులపై రంగాల వారీ సుంకాలను వర్తింపజేయడానికి అనేక సారూప్య దర్యాప్తులను ప్రారంభించింది. సిమాలపై కూడా ట్రంప్ భారీగా సుంకాలు ప్రకటించారు. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై ఏకంగా 100 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తానని ఆయన ప్రకటించారు.

బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్

తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 30: రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీ.వీ ఆనంద్ మంగళవారం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలి బదిలీల్లో ఆయనను నగర పోలీస్ కమిషనర్ బాధ్యతల నుంచి తప్పించి ప్రమోషన్ ఇచ్చారు. నగర్ పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్ నియమితులయ్యారు.

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మరిచారా..?

(మొదటి పేజీ తరువాయి)

బాకీల గురించి మాట్లాడితే మొదటి ముద్దాయి బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అవుతారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ ప్రచారం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పల రాష్ట్రంగా మార్చిన మీకు బకాయి అనే పదం కూడా పలికే అర్హత లేదన్నారు.

జూబ్లీహిల్స్ ఓటర్ల జాబితా విడుదల

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈసీ కీలక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు పూర్తి చేసింది. జూబ్లీహిల్స్‌కు జరుగుతోంది ఉపఎన్నిక అయినా.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ ఎన్నికపై ఆసక్తి నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నగరంలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఆశించినన్ని సీట్లు దక్కకపోవడంతో.. ఈ ఉపఎన్నికతో నగరంలో తన ఉనికి చాటుకోవాలని చూస్తోంది. మరోపక్క బీఆర్ఎస్ పార్టీ ఉన్న సీటును కాపాడుకోవాడానికి వ్యూహాలు రచిస్తోంది. అయితే.. తుది జాబితా విడుదల కావడంతో త్వరలోనే ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది.

అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

(మొదటి పేజీ తరువాయి)

కావడంతో తప్పకుండా మాంసం దుకాణాలు తెలుస్తారని అంతా భావించారు. మహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్ఎంసీ యాక్ట్ ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని గుర్తుచేశారు. సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో మాంసం విక్రయదారులు అయోమయంలో పడ్డారు.మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఓకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో దసరాను ఘనంగా చేసుకుంటారు. అయితే, ప్రభుత్వ నిర్ణయంపై ఏం చేయాలా అనే ఆలోచనలో మద్యం, మాంసం ప్రియులు ఉన్నారు.

హైదరాబాద్‌లో పలుచోట్ల మరోమారు వర్షం

తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 30: హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు బాగా ఎండ కాసింది. 2.40 నిమిషాల సమయంలో ఉన్నట్టుండి భారీ వర్షం మొదలైంది. అరగంట పాటు వర్షం దంచికొట్టింది. ఉన్నట్టుండి వర్షం పడ్డంతో జనాలు తీవ్ర ఇబ్బందుపడాల్సి వచ్చింది. మరో నాలుగు రోజులు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. అల్పపీడన ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడతాయని వెల్లడించింది. ఏపీలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. ఇక, అల్లూరి, పార్వతీపురం, కాకినాడ, యానాం, ఉభయ గోదావరి జిల్లాలతోపాటు నెల్లూరు, తిరుపతి జిల్లాలలో రానున్న 24 గంటల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నివారణ సంస్థ అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్లకు కీలక సూచనలు చేసింది.

పూర్వోదయ పథకం కింద
ఏపీకి నిధులు కేటాయించండి

(మొదటి పేజీ తరువాయి)

తన ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమై ఈ మేరకు ఒక వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఈ నిధులే కీలకమని ఆయన నొక్కిచెప్పారు.దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్ర దేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రం లోని వివిధ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళి కలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్య మంత్రి చంద్రబాబు వివరించారు. రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించి నట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిని ప్రాంతాల ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు.

సిఎం రేవంత్‌ను కలిసిన క్రికెటర్ తిలక్ వర్మ

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంతోనే ఆడానని చెప్పాడు. ఆసియా కప్ ఫైనల్‌లో చాలా ఒత్తిడిలోనే తాను బ్యాటింగ్ చేశానన్నాడు. ఆసియా కప్ టోర్నీలో అందరం సమష్టిగా కష్టపడ్డాం అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. ÷నైల్‌లో చివరి నిమిషం వరకు నరాలు తెగే ఉత్కంఠ కొనసాగిన విషయం తెలిసిందే. ఓటమి తీరాలకు వెళ్తున్న మ్యాచ్‌కు ఒంటరి పోరాటంతో తిలక్ గెలుపు బాటలు వేశాడు. ఆసియా కప్ 2025 ÷నైల్‌లో తిలక్ వర్మ వీరోచిత పోరాటంతో తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పాడు. 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హైఓల్టేజ్ మ్యాచ్‌లో చెలరేగిన తిలక్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. మనోడిపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తిలక్ సోమవారం యూఏఈ నుంచి హైదరాబాద్ చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతడికి ప్రభుత్వ అధికారులు, ఫాన్స్ ఘన స్వాగతం పలికారు. 'చాలా సంతోషంగా ఉంది. ఆసియా కప్ ÷నైల్‌లోని ఇన్నింగ్స్ ఎప్పటికీ గుర్తుంటుంది. అందరం సమష్టిగా కష్టపడ్డాం. నేను చాలా ఒత్తిడిలోనే బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతో ఆడా. పాకిస్థాన్ ప్లేయర్స్ చాలా ఒత్తిడికి గురిచేశారు, అయినా పట్టించుకోలేదు. మ్యాచ్ గెలిచి వారికి ధీటుగా బదులివ్వాలని అనుకున్నా. టోర్నీలో ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ ముందుకువెళ్లాం. నా విజయంలో తల్లిదండ్రులు, కోచ్ దే కీలక పాత్ర. నా క్రికెట్ కెరీర్ కోసం చిన్నప్పటినుంచి ఎంతో కృషి చేశారు' అని చెప్పాడు.

ట్యాంక్‌బండ్‌పై ఘనంగా
సద్దుల బతుకమ్మ

ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన

హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం తదితరులు

తొలి అక్షరం/హైదరాబాద్, సెప్టెంబర్ 30: సద్దుల బతుకమ్మ వవేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో.. భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంట్టాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

చెన్నై ఎన్నోర్ పవర్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం

- **కట్టడం కూలి 9 మంది కూలీలు మృతి**

తొలి అక్షరం/చెన్నై,సెప్టెంబర్ 30:- చెన్నై ఎన్నోర్ పవర్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న కట్టడం కూలి 9 మంది కూలీలు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డవారిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదం ఎలా జరిగిందంటే.. మంగళవారం ఎన్నోర్ పవర్ ప్లాంట్‌లో ఆర్చ్ నిర్మాణం జరుగుతోంది. ఈ సమయంలో ఊహించని విషాదం చోటుచేసుకుంది.ఆర్చ్ ఒక్కసారిగా కుప్పకూలింది. 30 అడుగుల పైనుంచి కిందపడింది. శిథిలాల కింద పడి 9 మంది కార్మికులు చనిపోయారు. ఓ కార్మికుడు అత్యంత తీవ్రంగా గాయపడగా.. పది మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది గాయపడ్డ వారిని స్టేన్‌లీ గవర్నమెంట్ ఆస్పత్రికి తరలించారు. దీనిపై ది అవదీ పోలీస్ కమిషనరేట్ స్పందిస్తూ.. 'ఆర్చ్ ఎందుకు కూలిందో సరైన కారణంగా ఇంకా తెలియరాలేదు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపింది.

హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలన్నారు. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది..ల÷తుబంధు ఇప్పుడైతే రూ. 10000 మేము వస్తే రూ. 15000 ఇస్తామన్నారు. పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు బాకీ పడింది. రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా? కరోనా వచ్చినా కేసీఆర్ ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు గాని రైతులకు రైతుబంధు ఆపలేదన్నారు. 97 శాతం మంది రైతులు 10 ఎకరాలలోపే ఉన్నారు. 200 ఉన్న పెన్షన్‌ని కేసీఆర్ 2000 చేసిండు. పదొంతులు పెన్షన్ పెంచిండు కేసీఆర్. కాంగ్రెస్ 4000 పెన్షన్ ఇస్తా అన్నది ఈరోజు వరకు లేదు. అత్తకు, కోడలు ఇద్దరికీ ఇస్తామన్నారు. రేవంత్ రెడ్డివి అన్నీ గజినీకాంత్ మాటలు.. ఇంటికొక మహిళకు రేవంత్ రెడ్డి రూ. 44 వేల బాకీ పడిండు. రూ. 44000 ఇచ్చినంకనే కాంగ్రెస్ వాళ్ళు ఎవరైనా ఓటు అడగాలన్నారు. 100 రోజుల్లో ఇస్తామని చెప్పి 700 రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదు. మొదటి క్యాబినెట్‌లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామన్నారు 30 క్యాబినెట్‌లైనా ఊసే లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగు తారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదు. రేవంత్ రెడ్డిని ఎవడు నమ్మిటట్టు లేడని రాహుల్ గాంధీ వచ్చి మాటిచ్చాడు. 4,000 పెన్షన్ ఇప్పిచ్చే గ్యారెంటీ నాది అన్నాడు రాహుల్ గాంధీ. వందరోజుల్లో హామీలు అమలు చేస్తామన్నావు ఏమైంది. అందుకే ఈ బాకీ కార్డును విడుదల చేసాం. 18 ఏళ్లు నిండిన ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద రూ. 2,500 ఇస్తామన్నారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులని చేస్తామంటారు. ఎవరైనా అయ్యారా? ఈ బాకీ కార్డు లోకల్ బాడీ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రం. ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుందని హరీశ్‌రావు తెలిపారు. యూరియా బస్తాలు ఇచ్చే తెలివి లేదు కానీ ఊరుకో మద్యం దుకాణం పెడతాడట. బ్రూవర్లు పెడతాడట. బెల్ట్ షాపులు పెడతారట. మొత్తానికి తాగుబోతుల తెలంగాణ చేస్తా అంటున్నడు రేవంత్ రెడ్డి. తులం బంగారం ఏమైంది రేవంత్ రెడ్డి? కనీసం కల్యాణ లక్ష్మి చెక్కుల పైసలు ఇస్తలేవు. విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు అన్నారు ఒక విద్యార్థి కైనా ఇచ్చారా. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నావ్ కనీసం 5000 ఉద్యోగాలను ఇచ్చేవా రేవంత్ రెడ్డి అని నిలదీసారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని రాహుల్ గాంధీ అశోక్ నగర్ చౌరస్తాలో చెప్పిండు. నిజమే అని నిరుద్యోగ యువతీ యువకులు నమ్మారు. రాహుల్ గాంధీ మోసం చేశారు. ప్రియాంక గాంధీ హుస్నాబాద్‌లో నిరుద్యోగ భృతి 4000 ఇస్తామన్నారు ఇచ్చారా అని హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ చీరలు ఇచ్చారు నేను పట్టుచీరలు ఇస్తా అన్నాడు. పట్టుచీర లేదు ఉన్న చీర కూడా లేదు. మార్పు కాదు ఇది ఏమార్పు. నమ్మించి ఏమార్చి గొంతు కోసిండు రేవంత్ రెడ్డి. నీళ్ల విషయంలో అబద్దాలు, నియామకాల విషయంలో అబద్దాలు, నోరు తెరిస్తే అన్ని అబద్దాలే. కేసీఆర్ కిట్టు బంద్ అయింది. న్యూట్రిషన్ కిట్టు బంద్ అయింది. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బంద్ అయింది. 9 ఏళ్లలో రూ. 20వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బు చెల్లించాడు కేసీఆర్. విద్యార్థులను నిర్లక్ష్యం చేసి ఒక రూపాయి ఇయ్యని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ఫీజులు కట్టకపోతే సర్టిఫికెట్లు లేని పరిస్థితి వచ్చిందన్నారు. ఆరోగ్యశ్రీ డబ్బులు ఇవ్వకపోవడంతో దావఖానాలో సేవలు బంద్ అయ్యాయని అన్నారు. రేవంత్ రెడ్డి కంచ గచ్చిబౌలిలో, బంజారాహిల్స్‌లో, జూబ్లీహిల్స్‌లో భూముల అమ్ముతా అని బయలుదేరిండు. సన్నవడ్లకు రూ. 1300 కోట్ల బోనస్ రేవంత్ రెడ్డి బాకీ పడ్డాడన్నారు. కోమటిరెడ్డి నరకమంటే బాగా నరుకుతాడు కానీ గుంతపడని రోడ్డు ఎక్కడైనా ఉన్నదా.. ఫ్యూచర్ సిటీ అని లేని సిటీకి ఆరు లైన్ల రోడ్ వేస్తాడట. ఉన్న రోడ్లను మాత్రం పట్టించుకోరంట. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పర్సంటేజ్ కు భయపడి కాంట్రాక్టర్లు టెండర్లు వేయని పరిస్థితి. పైసలు లేవు అంటాడు. మల్లన్న సాగర్ నుండి మూసిల నీళ్లు పోస్తా అని 7000 కోట్లతో ప్రాజెక్టు ప్రారంభించాడు. ఢిల్లీకి మూటలు కట్టడానికి, కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు తీసుకోవడానికి, బీహార్ ఎన్నికలకు పంపడానికి పైసలు ఉన్నాయి గాని.. ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయడానికి పైసలు లేవు. గోదారి నీళ్లు కాళేశ్వరం ద్వారా కాలువల్లో పారుతుంటే కళ్ళుండి చూడలేని కబోదులు కాంగ్రెస్ నాయకులు. కాంగ్రెస్ ప్రజలను ఇంత దగా చేస్తుందని, ఇంత మోసం చేస్తుందని ప్రజలకు వివరించాలి అని హరీశ్‌రావు చెప్పారు.

ఉత్తమ బతుకమ్మ బహుమతులు

● గెలుచుకున్న మహిళలకు బహుమతులు

● వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు.. కొండ యాకన్న గౌడ్

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) సెప్టెంబర్ 30: తొర్రూర్ మండల వెంకటాపురం గ్రామంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఉత్తమ బతుకమ్మ బహుమతులు గెలుచుకున్న మహిళలకు కేతిరెడ్డి ఉప్పల్ రెడ్డి కుమారులు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి దాతలు అందిస్తున్న సహకారంతో ఉప్పల్ రెడ్డి చేతుల మీదుగా, సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్న గౌడ్ ఆధ్వర్యంలో బోలగాని సోమలక్ష్మి, మొగుళ్ల కవిత, వెలిశాల రజిని, వట్నాల ఉదయశ్రీ నాలుగురు మహిళలకు నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కొండ యాకన్న గౌడ్ మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం వెంకటాపురం గ్రామంలో సేవా ట్రస్ట్ ద్వారా బతుకమ్మ పోటీలు నిర్వహించడం జరుగుతుందని మహిళలు, యువతులు, చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆడుతూ పాడుతూ బతుకమ్మల చుట్టూ చిన్న పెద్ద తేడా లేకుండా నృత్యం చేస్తూ సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. సేవా ట్రస్టుకు దాతలు అందిస్తున్న సహాయ సహకారాలు ఎల్లప్పుడు కొనసాగాలని కోరుకుంటూ గ్రామ ప్రజల తరఫున ట్రస్ట్ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తునికి బొందయ్య,బోలగాని సురేందర్,శీలం చంద్రయ్య, శీలం ఉమేష్, వంగ సమ్మయ్య, కల్లేపల్లి శ్రీనివాస్, మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మోదీ నిజంగా బిసిలపై ప్రేమ ఉంటే బిల్ ఆమోదించాలి

● బైరు శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

తొలి అక్షరం/ఇనుగుర్తి సెప్టెంబర్ 30: రాహుల్ గాంధీ ఎన్నికల బహిరంగ సభలలో తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వెనుకబడిన బిసి వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నిక లలో 42 శాతం రిజార్వేషన్స్ అమలు చేస్తా మని ప్రకటించిన విధంగా నే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ముందు కు వెళ్తున్నదని ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు సోమవారం నాడు ఆయన విలేకరుల తో మాట్లాడు తు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో బిసి లకు 42 శాతం రిజార్వేషన్ లతో జడ్పీటీసీ ఎంపీటీసీ సర్పంచ్ స్థానాల జాబితా లనుఅధికారుల తో సిద్ధం చేసి ఎలక్షన్ కమిషన్ కు పంపించి ఎన్నికలు అక్టోబర్ లో జరిపించుటకు ఎన్నికల షెడ్యూల్ ఈ సి విడుదల చేసింది కానీ కొంతమంది బిసి రిజార్వేషన్స్ అడ్డుకోవాలని కోర్ట్ లకు వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు బిజెపి రాష్ట్ర నాయకులకు బిసి ల పై నిజమైన ప్రేమ ఉంటే వెంటనే ప్రధాన మంత్రి మోదీ చేత గవర్నర్ వద్ద పెండింగ్ లో వున్నా బిసి రిజార్వేషన్ బిల్ ను వెంటనే ఆ మోదింప చేయాలనీ కోరారు

పుడుగలన్నింటికంటే పెద్ద పండుగ దసరా

శివాజీ యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేష్

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 30: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు మండల పరిసరాల గ్రామ ప్రజలకు శివాజీ యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేష్ పత్రికల వారితో దసరా పండుగ విశిష్టత గురించి మాట్లాడుతూ, సెప్టెంబర్ నెల లేదా అక్టోబర్ నెలలో వచ్చే దసరాను అన్ని పండుగల కంటే పెద్ద పండుగగా భావిస్తారు,ముఖ్యంగా హిందువులు ఎక్కువగా చేసుకునే పండుగ అని కూడా అంటారు. తెలంగాణలో అమావాస్య నుండి నవమి వరకు బతుకమ్మ ఆడతారు.తొమ్మిది రోజులు నవరాత్రులు దుర్గామాతకు పూజలు చేసి,పదవ రోజున దసరా పండుగ ఘనంగా జరుపుకుంటారు.అలాగే ఈ పండుగ చెడుపై మంచి విజయం సాధించడం వలన విజయదశమి అని కూడా అంటారు.అలాగే జమ్మి వృక్షానికి పూజ చేసి కుటుంబంలో ఉన్నవారికి జమ్మిపెట్టి ఒకరినొకరు అలాయి బాలాయి తీసుకొని,ప్రతి ఒక్కరు ఆరోగ్యంతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకునే పండుగ. ఇలాంటి దసరా పండుగను ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని అన్నారు.అలాగే పల్లెల నుండి పట్నాలకు,పట్నాల నుండి పల్లెలకు వచ్చేవారు,బస్సు ప్రయాణం చేసేవారు,కారు ప్రయాణం చేసేవారు,ద్విచక్ర వాహనం మీద వచ్చేవారు,వారి గమ్యాలైన సొంత గ్రామాలకు చేరేవరకు జాగ్రత్తగా వెళ్లాలని శివాజీ యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేష్ అన్నారు.

శారాజీపేట గ్రామంలో కాంగ్రెసు నుంచి బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 30: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,మాజీ డిసిసిబి చైర్మన్ టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు.శారాజీపేట గ్రామం నుండి మండల మాజీ వైస్ ఎంపీపీ బెంజారం రవి గౌడ్,మాజీ సర్పంచ్ బెంజారం రజిని,సిల్క్ రేణుక వెంకటేశం,సిల్క్ నిరోషా, పుట్టల స్వామి,గణేష్, బాలరాజు,అంజయ్య,పెండ్యాల ప్రకృతి రాజులతో పాటు 200మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరారు.ఈ కార్యక్రమంలో మండల ఆధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్,పార్టీ సెక్రటరీ జనరల్ రచ్చ రాంనర్సయ్య, ఆయా గ్రామశాఖల అధ్యక్షులు బండ మహేందర్,ఆశయ్య, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీధర్, ఉపసర్పంచ్ కంది మహేందర్, అశోక్ గౌడ్,శ్రీధర్ గౌడ్,శనిగారం రవి,కడారి బాలయ్య,రచ్చ కావ్య , సిద్దేశ్వర్,సముద్రాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర సృష్టించిన ఇనుగుర్తి: ఒకే రోజులో పోలీస్ స్టేషన్, 45 కోట్ల ఏటీసీ కాలేజీ

● డబుల్ ధమాకా'తో ఇనుగుర్తి దశ మారింది

తొలి అక్షరం/ఇనుగుర్తి సెప్టెంబర్ 30: ఇనుగుర్తి మండల ప్రజల చిరకాల స్వప్నం ఒక్కరోజులోనే సాకారమైంది! దశాబ్దాలుగా ప్రభుత్వ కార్యాలయాల కోసం ఎదురుచూసిన ఈ మండల కేంద్రంపై అదృష్టం రెపరెపలాడింది. సాధారణంగా ఒక ముఖ్యమైన ఆఫీస్ మంజూరైతేనే పెద్ద వార్త. కానీ, ఇనుగుర్తి చరిత్రలో తొలిసారిగా – ఉదయం పోలీస్ స్టేషన్ మంజూరైన శుభవార్త విన్న ప్రజలు సంతోషంలో మునిగి తేలుతుండగానే, సాయంత్రానికల్లా ఏకంగా రూ. 45 కోట్ల భారీ వ్యయంతో ఏటీసీ కాలేజ్ కూడా మంజూరైనట్లు అధికారిక ప్రకటన వెలువడింది.కేవలం రెండు గంటల వ్యవధిలో వెలువడిన ఈ రెండు శుభవార్తలతో స్థానికుల్లో ఆనందం వెల్లువెత్తింది. ఇది ఇనుగుర్తి అభివృద్ధికి 'నవశకం' అని, ఈ 'డబుల్ బొనాంజా'తో మండల దశ తిరుగుతుందని ప్రజలు ఘంటాపథంగా చెబుతున్నారు.**హర్షంతో ఉప్పొంగిన కాంగ్రెస్ శ్రేణులు** రెండు కీలకమైన ప్రభుత్వ సంస్థలు మంజూరు కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం ఉప్పొంగింది. అంబేద్కర్ సెంటర్‌లో నాయకులు వేం నరేందర్ రెడ్డి, మురళి నాయక్, బలరాం నాయక్ ఫోటోలకు పాలాభిషేకం చేసి, స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో ఎమ్మార్వో ఆఫీస్ తప్ప మరేదీ దక్కని ఇనుగుర్తికి, తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కీలక సంస్థలు వరుసగా మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. "ఇది ట్రైలర్ మాత్రమే! స్థానిక ఎన్నికల్లో జేడీసీ ,ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలన్నీ కాంగ్రెస్ ఖాతాలోనే పడతాయి" అంటూ రాబోయే ఎన్నికలకు కార్యకర్తలను సమాయత్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్,చిన్నాల కట్టయ్య,కాలేరు శివాజీ,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,మండల మహిళా అధ్యక్షురాలు ఒర్రె కవిత,తమ్మడపల్లి కుమార్, సూర్య నాయక్,ఇస్లావత్ చందు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి,రావుల మల్లేశం, తుమ్మనపల్లి సతీష్,మామిడి జనార్ధన్,శ్రీనివాసరెడ్డి,వీరన్న నాయక్,వల్లంల మురళి,కొయ్యడి యాకాంతం, దేవులపల్లి వెంకన్న,కిషన్ వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

కేపీ నాయకత్వంలోనే జర్నలిస్టులకు న్యాయం

● ఘనంగా సన్మానించిన ఎస్బి బాలు, శంకర్, వానరసి జగన్

● టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ తదితర జర్నలిస్టులు

తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 30: టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజా పాషా నాయకత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం దక్కుతుందని జర్నలిస్టులు ఎస్బీ బాలు , శంకర్, జగన్ అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులైన ఖాజాపాషా కేపి నీ కలిసి పూలమాలలు, శాలువాతో సత్కరించారు. జర్నలిస్టుల వృత్తిలో బాగంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, ఆ సమస్యలకు సరైన పరిష్కార మార్గాలు చూపగలిగిన సమర్థవంతమైన నాయకుడు ఖాజా పాషా అని సహ జర్నలిస్టులు అన్నారు. మీడియా బలపడితేనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందనీ, సమాజానికి వెలుగునిచ్చే మీడియా అభివృద్ధి చెందితేనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని, అందుకు ఖాజాపాషా లాంటి వ్యక్తి నాయకత్వం తప్పనిసరిగా కావాలని అన్నారు. రాబోయే రోజులలో జర్నలిస్టుల సమస్యలపై ప్రమాద భీమా, వైద్యం, విద్య, భద్రత వంటి సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గం చూపాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, జర్నలిస్టు ఎస్బి బాలు , నర్సింహ రెడ్డి , శ్రీశైలం, శంకర్ , వానరసి జగన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి

● ధాన్యం ఆరబెట్టుకునేది ఎలా?

తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 30: యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయి, కానీ ఇతరుల కబ్జాలో ఉన్నాయి. గ్రామాల్లోని రైతులు తాము పండించిన పంటను కోసి ఆరబెట్టుకోవడానికి స్థలాలు లేక ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.2,360/- ఉన్నప్పటికీ, అతి తక్కువ ధరలకు దళారులకు క్వింటాలుకు రూ.1,700/-, 1,800/- లకే అమ్ముకోవాల్సిన పరిస్థితి. వరిచేలు కోతకు సిద్ధం అయి, అకాల వర్షాలకు అడ్డంపడి నేలపాలు అవుతుండగా, చూడలేక వరిపంట కోసి దళారులకు తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు. పంటలు కోతకు సిద్ధం అయ్యే సమయానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయకపోవడం శోచనీయం అని రైతులు వాపోతున్నారు. ప్రతి ఊర్లో ఉన్న ప్రభుత్వ భూములను రైతులకు వారి ధాన్యం ఆరబెట్టుకోవడానికి ఉపయోగపడేలా మండల తహసిల్దార్, ఇతర సంబంధిత అధికారులు శ్రద్ధ చూపాలని, రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని రైతులు కోరుతున్నారు. కొన్ని గ్రామాల్లోని ప్రజలు ఎక్కడ తమ భూములకు వడ్లు ఆరబెట్టుకోవడానికి రైతులకు ఇస్తే తమ భూములు సాగు చేస్తలేరని ఎక్కడ రైతుబంధు లాంటివి ఇవ్వకపోవడం వల్ల రైతులకు వారి ధాన్యం ఆరబెట్టుకోవడానికి తమ భూములు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. గతంలో ఇలా రైతులకు తమ భూములు ఇచ్చిన వాళ్ళకు రైతుబంధు ఇవ్వకపోవడం వల్ల ప్రజలు ధాన్యం ఆరబెట్టుకోవడానికి రైతులకు తమ భూములు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ఆ రైతుబంధు పైసలు తాము ఇస్తామని రైతులు అన్నా కూడా గ్రామప్రజలు ఇవ్వడం లేదు. ముందుగా ప్రతీ గ్రామంలో ఎంత ప్రభుత్వ భూములు ఉన్నాయో లెక్క తీసి, వాటిని ధాన్యం ఆరబెట్టుకోవడానికి రైతులకు ఉపయోగపడేలా ఏర్పాట్లు చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

యాచకుడు మృతి

తొలి అక్షరం, దంతాలపల్లి,సెప్టెంబర్ 30: దంతాలపల్లి మండల కేంద్రంలో భిక్షాటన చేసుకుంటూ జీవనం గడుపుతున్న యాచకుడు మృతి చెందాడు గత కొన్ని రోజులుగా మండల కేంద్రంలోని బస్టాండ్ లో ఉంటూ ఇల్లు తిరుగుతూ భిక్షాటన చేసుకునే గుర్తుతెలియని వ్యక్తి మంగళవారం తెల్లవారుజామున మృతి చెందగా గ్రామపంచాయతీ సిబ్బంది యాచకుడిని దహన సంస్కారాలు చేశారు మానవత్వం చాటుకున్న గ్రామపంచాయతీ సిబ్బందిని పలువురు అభినందించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

తొలి అక్షరం, దంతాలపల్లి, సెప్టెంబర్30: దంతాలపల్లి మండల కేంద్రంలో మృతి చెందిన బుర్ర పిచ్చయ్య కుటుంబాన్ని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ధరం సోత్ రెడ్యానాయక్ పరామర్శించారు గ్రామానికి చెందిన పిచ్చయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందడంతో రెడ్యానాయక్ పిచ్చయ్య పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు ధర్మారపు వేణు, ఓలాద్రి మల్లారెడ్డి, వీరబోయిన కిషోర్ కుమార్,అంకం సోమేశ్వర్, సురేష్, వెంకన్న,రాము, నరసయ్య తదితరులు పాల్గొన్నారు

జేత్రంను పరామర్శించిన శాసనసభ్యులు

తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 30: జేత్రాంను శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ పరామర్శించారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో శాసనసభ్యులు పి ఆర్ ఓ గుగులోతు నరేష్ నాయక్ తండ్రి గుండె జబ్బుతో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ మంగళవారం హాస్పిటల్‌కి వెళ్లి గుగులోత్ జేత్రం ను పరామర్శించారు. చికిత్సను అందిస్తున్న సంబంధిత వైద్యులతో శాసనసభ్యులు మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే మెడికల్ సలహాలు తీసుకోవాలని సూచించారు. అనారోగ్య సమయంలో మనోధైర్యం ఎంతో ముఖ్యం అని, కుటుంబ సభ్యులు, స్నేహితులు, పార్టీ సహచరులు మద్దతుగా ఉండాలని సూచించారు

నేడే శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో చండీ హోమం

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 30: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం లో శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో తొమ్మిదవ రోజు అమ్మవారు శ్రీ దుర్గాదేవిగా దర్శనం ఇచ్చారు.అమ్మవారిని నిమ్మకాయలతో అలంకరించారు. ఆలయ దర్మకర్తలు ఏనుగు సుగంధిని-సురేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారు మాట్లాడుతూ రేపు బుధవారం దేవాలయ ప్రాంగణంలో చండీ హోమం నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.వేద పండితులు అంఖిత్ శర్మ భక్తులచే పూజలు జరిపించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ భక్తులు లోడి శంకర్-రోహిణి దంపతులు, మనోహర్ లాల్,ఎద్దు మత్యగిరి, కోల లక్ష్మయ్య పాల్గొన్నారు. అమ్మవారి సేవను యువజన సంఘం సభ్యులు గట్టు విశాల్ సూర్య మహేశ్ బండారి సాయి కృష్ణ లోడి ప్రదీప్ ధనరాజ్ పవన్ లోడి సాయి కుమార్ సాయి చరణ్ లోడి వినోద్ లోడి మణికంఠ ఎల్మనేటి మత్యగిరి పాశం మణికంఠ శిగపంజాల వివేక్ వివేక్ రాజ్ బీసు నరేశ్ బూడిద శివ సాయిరాం నాతి పవన్ కోరె దుర్గా ప్రసాద్ ఉగ్గె ప్రమోద్ కోరె ప్రసాద్ పొన్నగాని నితీన్ కోరె హరీశ్ గట్టు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం

తొలి అక్షరం/గణపురం: మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో దేవి శరన్నవరాత్రుల వేడుకలలొ 9వ రోజు మహా అన్న ప్రసాదం కార్యక్రమం గ్రామానికి చెందిన సింగం రాధమ్మ రాజవిరు కుటుంబం ముందుకు రావడం జరిగిందనీ సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. మొదటగా అమ్మవారిని మహా దుర్గ అవతారంగా అలంకరణ చేసి పూజది కార్యక్రమం నిర్వహించి అనంతరం అన్నప్రసాద వితరణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలొ సింగల్ విండో డైరెక్టర్ పూజారి రాజేందర్ మాజీ సర్పంచ్ గంపల రవీందర్ గ్రామస్తులు ఆకుల రవీందర్ వాలా నర్సింగరావు ఆరెందల శంకరయ్య ఆకుల శ్రీనివాస్ సమితి సభ్యులు ఆకుల దామోదర్ బెనికి రాజేందర్ దూలం శంకర్ పనికెలశివ కృష్ణ రత్నం మొగిలి కడారి బాబు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల్ని ఆదుకోవాల్సిన బాధిత ప్రభుత్వందే కుటుంబ సభ్యుల ఆందోళన

తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 30: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పరిధిలోని దీక్షకుంట గ్రామం లో తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు దీక్షకుంట గ్రామానికి చెందిన గాడిపెల్లి భాస్కర్ (48). సంవత్సరాలు కుల వృత్తి లో భాగంగా ఈరోజు సుమారు 09:30.గంటలు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదా వశాత్తు కాలు జరి కింద పడగా తీవ్రగాయాలు అవగా వెంటనే వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తరలించడం జరిగింది కుటుంబ సభ్యులు యొక్క ఆవేదన లో భాగంగా కళ్ళు గీతా కార్మికుల్ని ప్రభుత్వమే అండగా ఉండి ఆదుకోవాలని వారి యొక్క గోడును వెలు బుచ్చడం జరిగింది.

ఆలేరు శ్రీకనకదుర్గమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కల్లూరి రామచంద్రారెడ్డి

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 30: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీకనకదుర్గమ్మ దేవాలయంలో మంగళవారం రోజు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరడం జరిగింది. ఆలయ అర్చకులు కల్లూరిని సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

మండలం నుంచి బయలుదేరిన బిజెపి నాయకులు

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 30: హైదరాబాదులో హైటెక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న మేరా దేశ్ ఫైల్ కార్యక్రమానికి ఆత్మకూరు(ఎం)మండలం నుండి తరలి వెళ్లిన బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా కోశాధికారి గుజ్జా సోమ నరసయ్య,రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి,కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆంబోజు అంజయ్య, యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు ఏలూరు పవన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు సహకరించాలి: జిల్లా కలెక్టర్

తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 30: జిల్లాలో జరగబోయే స్థానిక ఎన్నికలకు సహకరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బందితో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, (ఎన్నికల నియమావళి) నీ పాటిస్తూ ఎన్నికలు సజావుగా నిర్వహణకు సహకరించాలన్నారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించి తీసుకోవలసిన చర్యలు, నామినేషన్ల ప్రక్రియ, స్క్రూటీని, ఖర్చుల వివరాలు, ఎన్నికలు నిబంధనలు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రేనర్స్ ప్రవీణ్ తెలిపారు.మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ సిపిఓ అశోక్, బ్యాలెట్ బాక్స్ మేనేజ్మెంట్ డిపిఓ హరిప్రసాద్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్ ఆర్టీవో జైపాల్ రెడ్డి, ట్రైనింగ్ మేనేజ్మెంట్ డిఇఓ దక్షిణామూర్తి, మెటీరియల్ మేనేజ్మెంట్ అదనపు కలెక్టర్ రెవిన్యూ అనిల్ కుమార్, ఎక్స్పెండిచర్ వెంకటేశ్వర్లు, అబ్జర్వర్ మేనేజ్మెంట్ డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, బ్యాలెట్ పేపర్ డిఆర్డిఓ మధుసూదన రాజు, మీడియా కమ్యూనికేషన్ మేనేజ్మెంట్ డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, హెల్త్లైన్ గ్రీవెన్స్ పుల్లారావు, నివేదికలు సమర్పణ జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎంసిఓసి, ఎక్స్పెండిచర్ అకౌంట్స్, మానిటరింగ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, హౌసింగ్ పీడీ హనుమ, నియమించడం జరిగింది, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి మండలానికి ముగ్గురు చొప్పున అధికా రులు నియమించడం జరిగింది, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఎస్ ఎస్ టి,వీడియో వింగ్, తదితర ఎన్నికల నిర్వహణ కమిటీలకు ప్రత్యేక అధికారులను నియమించి ఎన్నికల కమిషన్ సూచించిన ప్రకారం జిల్లాలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మార్నేని వెంకన్న, బిజేపీ నాయకులు కె.శ్యామ్ సుందర్, మలోత్ బాబు, టిడిపి పి.బి.రామారావు, సిపిఐ టి.సందీప్, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్, పర్యవేక్షలు రాఘవ రెడ్డి, మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ విగ్రహం ఆవిష్కరించిన కుంజా సూర్య



తొలి అక్షరం/ములుగు, సెప్టెంబర్ 30: ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో తెలంగాణ ఆడపడుచులు ఎంతో సంతోషంగా సంప్రదాయంగా జరుపుకునే బతుకమ్మ విగ్రహం గ్రామంలో ఏర్పాటు చేయగా మంగళవారం రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క తనయుడు తనయుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య పాల్గొని విగ్రహం ఆవిష్కరించారు,అదే గ్రామంలో డప్పు కళాకారులకు డప్పులు అందచేసారుఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నూనెటి శ్యామ్, మాజీ సర్పంచ్ సాంబయ్య, సదయ్య,సుమ,నారాయణ, రాజేష్ ,తిరుపతి,శ్రీకాంత్,రాజు,శ్రీను,తరుణ్,నాగభూషణం, సారయ్య, మధు,శ్రీను, ఓం ప్రకాష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

మోత్కూర్‌లో దొంగల హల్ చల్

అర్ధరాత్రి మూడు ఇళ్లలో చోరీ 2 తులాల బంగారం,డబ్బులు అపహరణ



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 30: యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి దొంగలు హల్ చల్ చేశారు.మూడు ఇళ్లలో చోరీకి పాల్పడ్డారు.తాళం వేసి ఊళ్లకు వెళ్లగా దొంగలు తాళాలు పగలగొట్టి ఇళ్లలో చొరబడి బంగారం,నగదు ఎత్తుకెళ్లారు. మున్సిపల్ కేంద్రంలోని సాయిబాబా టెంపుల్ సమీపంలో దంతూరి భాను ఇంట్లో అద్దెకు ఉంటున్న ప్రభుత్వ టీచర్ సైదులు,పి.యాదగిరి ఇళ్లకు తాళాలు వేసి పండక్కి ఊరెళ్ళారు.సోమవారం అర్ధరాత్రి దొంగలు ఆ ఇళ్ల తాళాలు పగులకొట్టి లోనికి చొరబడి సైదులు ఇంట్లో బీరువా పగలగొట్టి 2 తులాల బంగారం,యాదగిరి ఇంట్లో రూ.3 వేల నగదు ఎత్తుకెళ్లారు.ఇంట్లో వస్తువులన్నీ చిందరవందర చేశారు.ఏదైనా సప్పుడు అయితే లేవకుండా ఉండేందుకు పక్కనే ఉన్న ఇంటి ఓనర్ భాను కుటుంబ సభ్యులు బయటకు రాకుండా దొంగలు తలుపు బేడం పెట్టారు.మరికొంత దూరంలోనే ఉన్న కోల అజయ్ ఇంట్లో కూడా దొంగలు పడి రూ.5 వేలు ఎత్తుకెళ్లారు.మంగళవారం ఉదయం తాళాలు వేసిన ఇళ్ల తాళాలు పగలగొట్టి ఉండడంతో దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.మోత్కూర్ పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.క్లూస్ టీమ్ వచ్చి ఆధారాలు సేకరించారు. బాధితులు దొంగతనంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

మహిళలకు సద్దుల బతుకమ్మ సందర్భంగా బహుమతులు అందచేత

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,సెప్టెంబరు 30: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకు బయ్యా జ్ఞానేందర్ సహాయంతో సద్దుల బతుకమ్మ సందర్భంగా గ్రామ మహిళకు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షులు గ్యార సురేష్, చింతకాయ శ్రీనివాస్,మైల శ్రీశైలం, నల్లమాసా కృష్ణ,దంతురి వెంకటేష్,గ్యార గడిపే యాదగిరి, సంపత్కయ్య, రాజు ,బొడ్డు మల్లేష్, మైల ఆంజనేయులు, ఆలేటి రమేష్ ,బొడ్డు శివ, భీమగాని సాయిరాం ,ముద్దేపాక వరప్రసాద్, కాంగ్రెస్ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

అన్ని దానాలలోకెల్లా అన్నదానం మిన్న!

● కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి. శ్రీనివాస్ రెడ్డి

మరిపెడ, సెప్టెంబర్ 30 (తొలి అక్షరం): దుర్గా దేవి అనుగ్రహం ప్రజల అందరిపై ఉండాలని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలలోకెల్లా అన్నదానం మిన్న అనికాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంపెల్లి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మరిపెడ మండలంలోనితాళ్ళ ఊకల్ గ్రామంలో శరన్నవరాత్రి దుర్గా దేవి ఉత్సవంలో భాగంగా మండపం వద్ద భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! ముందుగా ఆయన దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ! సనాతన ధర్మంలో అన్నదానానికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, ఆధ్యా త్మికతతోనే మానసిక ప్రశాంత కలుగుతుందన్నారు. దుర్గమ్మ అనుగ్రహం అందరిపై ఉండాలని,సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సంవృద్ధిగా పండి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రశాంత వాతావరణంలో దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు షేక్. అఫ్జల్,గ్రామ నాయకులు మచ్చ. మురళి,తప్పట్ల శ్రీనివాస్,గందసిరి వెంకటేష్,రామగాని ఈశ్వర్ గౌడ్,నందరపు సాయిలు,నందరపు ఎల్లయ్య,కారింగుల రవి,తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిని ఆరాధించడం ద్వారా మనకు ధైర్యం, శక్తి, స్ఫూర్తి లభిస్తాయి

తొలి అక్షరం/మహబూబాబాద్ సెప్టెంబర్ 30: అమ్మవారిని ఆరాధించడం ద్వారా మనకు ధైర్యం, శక్తి, స్ఫూర్తి లభిస్తాయని శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ తెలిపారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం పురపాలక సంఘ పరిధిలోని 31, 28,17 వార్డులో దుర్గా ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహానికి శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్, పురపాలక సంఘ మాజీ చైర్మన్ భూక్య ఉమా మురళి నాయక్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నవదుర్గ ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసిన శాసనసభ్యులు వైద్యులు మురళీ నాయక్ దంపతులను సీనియర్ నాయకులను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ...దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, ఆధ్యాత్మికత, భక్తి పరంపరలకు ప్రతీక. ఈ ఉత్సవాలు ప్రజల్లో ఐక్యత, సౌహార్దం, సాంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయి. సమాజంలో స్త్రీ శక్తి ప్రాధాన్యతను తెలియజేసే ఈ నవరాత్రి వేడుకల్లో అమ్మవారిని ఆరాధించడం ద్వారా మనకు ధైర్యం, శక్తి, స్ఫూర్తి లభిస్తాయి. ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో పాల్గొని ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వం తరఫున ఉత్సవాల కోసం అవసరమైన సదుపాయాలను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కమిటీ సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన మండల కాంగ్రెసు వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ గౌడ్

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 30: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన అడ్డగూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ గౌడ్. అడ్డగూడూరు మండలంలోని వెల్దేవి గ్రామానికి చెందిన పిల్లి సతీష్ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు.వారి తల్లి పిల్లి రవణమ్మకి హాస్పిటల్లో అయినటువంటి బిల్లును సీఎం ఆర్ఎఫ్ 55000 రూపాయల చెక్కులు పంపిణీ చేసిన అడ్డగూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ గౌడ్.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచకొండ సతీష్ గౌడ్,రాచకొండ రవి,చిలుకూరు లక్ష్మయ్య, రాచకొండ బిక్షమయ్య,సోమయ్య, మిర్యాల యాదగిరి,రాచకొండ తిరుమలేష్,గజ్జి నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

కొలనుపాకలో ఘనంగా సద్దుల బతుకమ్మ నిర్వహించిన మహిళలు

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 30: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ నిర్వహించిన మహిళలు ఎంగిలి పూలతో మొదలుకొని సద్దులం బతుకమ్మ ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కెసిఆర్ కాలనీ అధ్యక్షుడు ఎస్డీ అక్బర్ ఆధ్వర్యంలో బతుకమ్మ బహుమతులు అందచేసినారు. ప్రధమ బహుమతి మిట్టపల్లి రూప, రెండవ బహుమతి కె స్వప్న, మూడవ బహుమతి బెదిరబోయిన యాకమ్మ, నాలుగవ బహుమతి పోతు రేఖ, ఐదవ బహుమతి చిరబోయిన సుజాతలకు అక్బర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వైభవంగా బతుకమ్మ వేడుకలు మహిళలు జరుపుకుంటారు.తంగేడు పువ్వు, తామర,చామంతి,బంతిపూలు, గునుగు,తీరోక్క రంగులతో బతుకమ్మ ఎంతో వైభవంగా మహిళలు జరుపుకుంటారు.ఈ కార్యక్రమంలో పోతు ప్రవీణ్, బాశెట్టి రాజు,మిట్టపల్లి ప్రభాకర్, చిరబోయిన వెంకటేష్,మహిళలు, తదితరులు,పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో ముగ్గురు పిల్లలు ఉన్న అనర్హులు అనే నిబంధన తొలగించాలి

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 30:యాదాద్రి భువనగిరిజిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామం యాదవ సంఘం అధ్యక్షులు బిఆర్ఎస్ మండల నాయకులు దుర్గం యాదమల్లు యాదవ్ మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు సంతానం కలిగి ఉన్నవారు పోటీకి అనర్హులు అనే నిబంధనను ప్రభుత్వం వెంటనే తొలగించాలని కోరారు.1995 సంవత్సరమలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అప్పటి పరిస్థితుల దృష్ట్యా ముగ్గురు పిల్లలు సంతానం ఉన్నటువంటి వ్యక్తులు పోటీ చేయరాదని జీవో తీసుకురావడం జరిగింది.తద్వారా ఎందరో ఆశావుహులు తమ యొక్క గ్రామాలు అభివృద్ధి చేద్దామని ఉత్సవ సంకల్పం ఉన్న నిబంధన ద్వారా ఏమి చేయలేక ప్రజాసేవకు దూరమై నిరాశ చెందారు. మరియు ఈ యొక్క నిబంధన ద్వారా రాష్ట్రంలో జనాభా భారీగా తగ్గే ప్రమాదం ఉంది కావున ఇది గమనించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈయొక్క నిబంధన తొలగించడం జరిగింది. అదేవిధంగా మన తెలంగాణ రాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దీనిపై స్పందించి పునరాలోచించి అక్టోబర్ 9 తారీకు ముందు ముగ్గురు పిల్లలు నిబంధన తొలగించి ముగ్గురు పిల్లలు లేదా ఆపై ఎంతమంది పిల్లలు ఉన్నవారికైనా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అర్హులుగా ప్రకటించాలని కోరారు. లేనియెడల గ్రామ గ్రామాన పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా అందరూ తరలివచ్చి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ప్రకృతిని స్వచ్ఛతను పునరుద్ధరించాల్సిన బాధ్యత నేటి యువతరందే

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 30:ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు సౌజన్యంతో మేరా యువభారత్ యాదాద్రి భువనగిరి జిల్లా స్వచ్ఛభారత్ స్వచ్ఛ 2025 కార్యక్రమంలో భాగంగా స్థానిక ఫ్రెండ్స్ తో ఆవరణలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మాజీ నాయకులు గౌరవాధ్యక్షులు మంద సోమరాజు తెలంగాణ రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ ఎస్టిఓ పరిధి ప్రధాన కార్యదర్శి పరిగణ రాములు మొక్కలు నాటడం జరిగింది.ఇట్టి కార్యక్రమాన్ని పూల నాగయ్య ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ ఆలేరు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో పూల చంద్రకుమార్ ,కమాండర్ రాహుల్ తేజ ,వంశీ ,ఈశ్వర్, రవి కిరణ్, యాదగిరి, దేవయ్య మరియు తదితర పుర ప్రముఖులు పాల్గొన్నారు.సత్య భారత్ స్వచ్ఛతా హై సేవా 2025 విజయవంతం చేయాలని మన పర్యావరణాన్ని రక్షించుకుంటేనే మనకుప్రకృతి రక్షణ ప్రసాదిస్తుంది అని వారి వారి ప్రసంగాల్లో తెలియజేసి పచ్చదనం పరిశుభ్రత యొక్క ప్రాధాన్యతను నేటి అసాధారణ వాతావరణ పరిస్థితులు,మారుతున్న క్రమాన్ని తెలియజేస్తూ సహజ వాతావరణంలో సమాజం కొనసాగాలంటే ప్రకృతిని, స్వచ్ఛతను పునరుద్ధరించాల్సిన బాధ్యత నేటి యువతరంపై ఉందని తెలియజేశారు.

ప్రగతి నగర్ 25వ వార్డులో బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా..

తొలి అక్షరం/బాచుపల్లి సెప్టెంబర్ 30: నిజాంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రగతి నగర్ 25వ వార్డులో బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. వందలాది మంది మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, పూల బతుకమ్మలతో వేదికను అలంకరించి పాటలతో, ఆటలతో సందడి చేశారు. పాటల మాధుర్యం, పూల పరిమళం, మహిళల తళుకులాటలతో ప్రగతి నగర్ పూలవనంలా మారిపోయింది.ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ నివాసి దండుగుల మనీషా కూడా పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ చుట్టూ ఆడుతూ అందరిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ %- "బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మ. మహిళల ఐక్యతకు, సాంప్రదాయ గౌరవానికి బతుకమ్మే ప్రతీక. ఈ పూల పండుగను ప్రపంచానికి పరిచయం చేయడం మన రాష్ట్రానికి గర్వకారణం" అని పేర్కొన్నారు.స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ప్రగతి నగర్ అంతా పండుగ వాతావరణంలో కళకళలాడింది. మహిళల ఆటపాటలతో, బతుకమ్మల శోభాయాత్రలతో కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఈ కార్యక్రమంలోఅనిత పండు శోభ ప్రమీల రాజవ్వ సంధ్య రేణుక చిట్టి తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ను అక్రమంగా తొలగించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- నెక్కొండ మండల పిఏసీఎస్ చైర్మన్ మారం రాము

తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 30: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఆధికార కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రతో నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము ని మరియు పాలకవర్గంని అక్రమంగా తొలగించగా, గౌరవ హై కోర్టు న్యాయ్ స్థానం వారు పాలక వర్గాన్ని తొలగించడం సబబు కాదని. ఇదే కార్యవర్గన్ని మళ్ళీ తిరిగి పిఏసిఎస్ లకు ఎన్నికలు నిర్వహించె వరకు ప్రస్తుత కార్యవర్గన్ని కొనసాగాలని, ఆర్డర్ ఇవ్వగ పాలకవర్గం తో పాటు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా పి ఏ సి ఎస్ చైర్మన్ మారం రాము మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ అధికార కాంక్షతో మండల కేంద్రంలోని ప్రతిపక్ష పార్టీ పాలకవర్గాన్ని తొలగించడం పై తీవ్ర అసంతృప్తిని తెలియజేస్తూ, పాలకవర్గాన్ని తొలగించడం పై అధికార పార్టీపై నిప్పులు జరిగారు. అదే పాలకవర్గం మళ్లీ తిరిగి డైరెక్టర్లు, ఈ యొక్క కార్యక్రమం లో భారత రాష్ట్ర సమితి మండల నాయకులు చేపట్టడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

మండల కేంద్రంలోని అలంకానిపేటలో రాయల్ కింగ్స్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీల నిర్వహణ

- రాయల్ కింగ్ యూత్ అధ్యక్షులు కొమ్ము దయాకర్

తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 30:వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అలంకానిపేట గ్రామంలో రాయల్ కింగ్స్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించగా దానికి ముఖ్య అధితులుగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని పోటీలను మొదలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపెల్లి శ్రవణ్ కుమార్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సముద్రాల కనకయ్య, మాజీ ఎంపీటీసీ మాదాసు రామూర్తి, బిసి సెల్ అధ్యక్షులు కోలా నరేష్, రామాలయం చైర్మన్ గుంటుక కొండల్, సొసైటీ డైరెక్టర్ కోరుకొండ యాకయ్య, యూత్ అధ్యక్షులు కొమ్ము దయాకర్ , సీనియర్ నాయకులు ఎడ్ల సురేందర్, నీలం రవి, గాజుల వెంకటేశ్వర్లు, మట్టెపెల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్‌కు వినతి పత్రం అందజేసిన రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్.. జనరల్ సెక్రెటరీ మునగాల సతీష్ కుమార్, ఉపాధ్యాయులు

190 జీఓ హర్షణీయం శాశ్వత స్థానిక ప్రతిపాదికన చేయండి

తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 30: జీవో 317తో డిస్లోకేట్ అయిన ఉపాధ్యాయులకు జీవో 190 ద్వారా ఉపశమనంతో అయ్యిందని మరికొన్ని సమస్యలతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతి పత్రం అందజేసిన ఉపాధ్యాయులు.తెలంగాణ ప్రభుత్వం జీవో 317 అమలుతో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు ఉపశమనం కల్పించేందుకు జీవో 190ని జారీ చేసినందుకు ఉపాధ్యాయ సంఘాలు కృతజ్ఞతలు తెలిపాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నాయకులు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.**ఉపాధ్యాయ సంఘాల వాదన**ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ, జీవో 190 ద్వారా డిస్లోకేట్ అయిన ఉపాధ్యాయులకు మూడేళ్లపాటు డిప్యూటేషన్ అవకాశం కల్పించడం స్వాగతించదగిన చర్య అని అన్నారు. అయితే, ఇంకా పలు అంశాల్లో అన్యాయం జరుగుతోందని, వాటిని సవరించాలని కోరారు.**ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లు**స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు ఉపశమనం జీవో 190 పరిధిలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.శాశ్వత బదిలీ అవకాశం డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయులు తమ స్వజిల్లాలకు శాశ్వతంగా చేరే అవకాశం కల్పించాలి. 10వ షెడ్యూల్‌లో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులు అర్హులు కాదన్న నిబంధనను రద్దు చేయాలి. పోస్టులకు సమాన అవకాశం పోస్టులు ప్రమోషన్ ద్వారా నింపబడుతున్నందున, వీరిని సమానంగా పరిగణించి బదిలీలలో అవకాశం కల్పించాలి.పండిట్, పోస్టుల అప్‌గ్రేడ్ అయిన పండిట్,పోస్టులలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు తమ స్వజిల్లాలకు చేరేలా సవరణలు చేయాలి. ఫుల్‌లోని ఖాళీలను ఓపెన్ చేసి, డిస్లోకేట్ అయిన ఉపాధ్యాయులకు ఉపశమనం కల్పించాలి.వినతిపత్రం స్వీకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఉపాధ్యాయుల సమస్యలను పూర్తిగా అర్థం చేసుకున్నామని, వీటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.జీవో 190 ఒక ముందడుగు అయినప్పటికీ, ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు.

షాద్ నగర్‌లోని పలు గ్రామాలలో, పట్టణంలోని పలు కాలనీలలో అమ్మవారి మండపాల వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 30: షాద్ నగర్ లోని నందిగామ,ఇన్మూల్ నర్వ, షాద్ నగర్ పట్టణంలోని నెహ్రూ కాలనీ , రాఘవేంద్ర కాలనీ, వినాయక గంజ్, శ్రీనివాస కాలనిలో అమ్మవారి విగ్రహాల మండపం వద్ద దుర్గాదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారికి ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని పలు మండపాల నిర్వాహకులు శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాల అనంతరం వేద పురోహితులు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డికి తీర్థప్రసాదాలు అందించి అమ్మవారి ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి రాహు కేతువుల దోషాలు తొలగించే దుర్గాదేవి నవరాత్రుల్లో అతి ముఖ్యమైన అవతారమని, చిరకాల బాధల నుంచి ఉపశమనం పొందాలన్నా, దారిద్రం తొలగి ఐశ్వర్యాలతో తులతూగాలన్న, ఇహలోక పరలోక సుఖాలను పొందాలన్న దుర్గాష్టమి రోజున దుర్గాదేవి అమ్మవారికి పూజలు నిర్వహిస్తే శుభ ఫలితాలు ఉంటాయని, శక్తికి ప్రతీక అయిన అమ్మవారిని పూజిస్తే తన శక్తితో అందరికీ సుఖ సంతోషాలు ప్రసాదిస్తారని, ఆయురారోగ్యాలు కలగజేస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కౌన్సిలర్లు ఈశ్వర్ రాజు, కానుగు అనంతయ్య, మానస యాదగిరి,జూపల్లి కౌసల్య శంకర్, పిల్లి శారద శేఖర్ మాజీ కౌన్సిలర్ పాలమాకుల చెన్నయ్య, నాయకులు రేకొండ రవీందర్ రెడ్డి, వేణుగోపాల్, ఎర్ర అంజయ్య రామేశ్వర్ గౌడ్, బిలాల్, చింతలపల్లి రాజేందర్ రెడ్డి, అశోక్, ప్రభాకర్, సతీష్, రాజ రామేశ్వర్ రెడ్డి, ఏదిర శ్రీకాంత్ గౌడ్, యువసత్త లక్ష్మణ్, శ్రీశైలం(లడ్డు) గౌడ్, చందు, ప్రదీప్, రమేష్, స్వామి, శ్రీనివాస్ గౌడ్, అఫ్రోఫ్, మహమ్మద్ సాదక్, శంకర్, ప్రకాష్, జయంత్ రెడ్డి, ప్రవీణ్, అభిలాష్, సందీప్, శివ, మురళి యాదవ్, రాజు ముదిరాజ్, శ్రీను,కన్నయ్య, విశ్వేశ్, సాయి, శివకుమార్, రమేష్, చరణ్,సతీష్, కిరణ్ సాయి ప్రసాద్, కుంచం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతకి ప్రత్యేక పూజలు చేసిన మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి దంపతులు

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 30: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంపల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ సర్పంచ్ నాయిని శశికల-నర్సింహ రెడ్డి దంపతులు.వారు మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వచనాలు అందుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటి స్థలం అమ్మేందుకు రూ.500 కూపన్లతో లక్కీడ్రా పెట్టిన యాదాద్రి జిల్లా వాసి

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 30: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్లో రేకుల గదితో సహా 66 గజాల స్థలం అమ్ముడు పోవడంలేదని యజమాని లక్కీడ్రా పద్ధతి పెట్టారు. కొనుగోలుకు ఆసక్తి ఉన్నవారు రూ.500తో కూపన్ కొని లక్కీడ్రాలో పాల్గొనాలన్నారు. "మార్కెట్ ధర ప్రకారం ఈ స్థలం విలువ రూ.16 లక్షలు ఉంటుంది. 3,000 కూపన్లు ముద్రించా. వాటిని కొన్న వారు దానిపై తమ వివరాలు రాసి ఆ ఇంటి వద్ద పెట్టిన డబ్బాలో వేయాలి. నవంబరు 2న లక్కీడ్రా తీస్తా," అని ఆయన చెప్పారు.

ఇనుగుర్తి చెరువుల గట్లపై పూల సిరుల్లా వికసించిన బతుకమ్మ సంబరాలు

తొలి అక్షరం/ఇనుగుర్తి సెప్టెంబర్ 30: ఇనుగుర్తి మండల కేంద్రంలోని రెండు చెరువుల ప్రాంగణం నిన్న సాయంత్రం పూలతో పరవళ్లు తొక్కింది. ఆడబిడ్డలు, మహిళలు సంప్రదాయ వేషధారణలో బతుకమ్మలను పూలతో అలంకరించి పాటలతో, నృత్యాలతో ఆడిపాడుతూ సంబరాలను అద్భుతంగా మలిచారు. చెరువుల గట్లపై వరుసగా అలంకరించిన రంగురంగుల బతుకమ్మలు ఆ ప్రదేశాన్ని పండుగ వేదికలా తీర్చిదిద్దాయి. పూల పరిమళం, సాంప్రదాయ గీతాలు, ఆడబిడ్డల ఆనంద కిలకిలలు కలగలిపి ఆ వేదికను ఒక కలల లోకంలా మార్చాయి.స్థానికులు పెద్ద ఎత్తున హాజరై సంబరాలను వీక్షిస్తూ పూల పండుగ అందాలను ఆస్వాదించారు. సంప్రదాయం, సంస్కృతి, సౌందర్యం ఒకే వేదికపై వికసించిన ఈ వేడుక ఇనుగుర్తి ప్రజల హృదయాల్లో చిరస్మరణీయ క్షణాలుగా నిలిచిపోయింది.

వాడవాడల సద్దుల బతుకమ్మ ఆడిన ఆడపడుచులు.....

తొలి అక్షరం :యాదాద్రి వలిగొండ, సెప్టెంబర్, 30: బతుకమ్మ ఆడుతున్న ఆడపడుచులందరిని కలిసిన కుంభం కీర్తి రెడ్డి మాట్లాడుతూ తిరొక్క పువ్వులు పేర్చి మొక్కే సంప్రదాయం ఒక్క తెలంగాణలో అని మాట్లాడారు కుంభం అనిల్ రెడ్డి భువనగిరి mla సొంత ఊరిలో వాడ వాడల కలియ తిరిగి అందరిని అభి నదించారు తెలంగాణ లోనే మహిళ ల కు గొప్ప పండుగ అని కొనియాడారు ఈ కార్యక్రమం లో సతీరెడ్డి. కంకల కిష్టయ్య. కొండూరి భాస్కర్,బత్తిని సదేవ్, తదితరులు పాలుగోన్నారు...

ఎంపీటీసీ/జడ్పీటీసీ గ్రామపంచాయతీ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం

తొలి అక్షరం/మిర్యాలగూడ/ సెప్టెంబర్ 30: రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో నేపథ్యంలో భాగంగా స్థానికతని బలోపేతం చేసే గ్రామపంచాయతీ జెడ్పిటిసి/ఎంపీటీసీ లకు అక్టోబర్ 9 వ తారీకు నుండి నిర్వహించబోయే ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం స్థానిక ఎస్వి గార్డెన్స్ మిర్యాలగూడ నందు నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ తహసిల్దార్ సురేష్ లు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పాల్గొనే అధికారులు ఎన్నికల విధులపై అవగాహన ఏర్పాటు చేసుకొని ఎన్నికలను ప్రశాంతంగా ఎటువంటి అల్లర్లు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించడానికి ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులచే శిక్షణ ఇప్పిస్తున్నామని దీనిని అధికారులు సద్వినియోగం చేసుకొని ఎన్నికల నియమావళి పై పూర్తి అవగాహన ఏర్పాటు చేసుకోవాలని బ్యాలెట్ బాక్స్ లను ఎలా సీల్ చేయాలి, వాటిని ఎన్నికల్లో ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా బాక్సులను ఉపయోగించి శిక్షణ ఇచ్చామని, ఎన్నికలకు సంబంధించిన ఫామ్ -25 (బాలెట్ పేపర్ అకౌంట్) పిఓ డైరీ, పిఓ డిక్లరేషన్ లను పూరించడం, వాటి ద్వారా ఓటరు ఓటు హక్కును వినియోగించుకునేటట్లు చూడాలని అన్నారు. డి ఎల్ పి ఓ రాఘవరావు, ఐసిడిఎస్ సిడిపిఓ రేఖల మమత,ఎంఈఓ బాలు జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య, సైదిరెడ్డి మండల పరిషత్ సూపరిండెంట్ కరుణాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

అప్పరెడ్డిగూడ గ్రామంలో బతుకమ్మ వేడుకలు

- పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు

తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 30: సద్దుల బతుకమ్మ గొప్పతనం తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ లోని అప్పరెడ్డి గూడ గ్రామంలో రాత్రి జరిగిన బతుకమ్మ సంబరాల వేడుకులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులు హాజరై బతుకమ్మ సంబరాల్లో మహిళలతో కలిసి పాల్గొన్నారు.మాజీ సర్పంచ్ జెకే నర్సిములు, గ్రామ కమిటీ అధ్యక్షులు దివిటి నర్సిమ,బండి నరసింహులు ఆవల శ్రీశైలం,నాగుల నరసింహ నాగుల రవి, అబే కృష్ణ,బండి రాఘవేందర్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

తొలి అక్షరం, ములుగు సెప్టెంబర్ 30 : మన ఆడబిడ్డలు ఎంతో ఆనందంగా జరుపుకునే సద్దులబతుకమ్మపండుగ సందర్భంగా.. మంగళవారం మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు...కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్ గారి సహకారంతో, మండల అధ్యక్షుడు చిటమట రఘు అధ్యక్షతనలో ఆకులవారిఘనపురం లో ఆడబిడ్డలకు చీరలు బహుమతిగా అందజేసిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ బృందం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామ సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

రాజుల కొత్తపల్లిలో బతుకమ్మ సంబురాలు: ఊరూవాడా శోభాయమానం!

తొలి అక్షరం/నెల్లికుదుర్ సెప్టెంబర్ 30: నెల్లికుదురు మండల కేంద్రంలోని రాజుల కొత్తపల్లి గ్రామం అక్టోబరు నెలలో బతుకమ్మ పండుగ సందర్భంగా అద్భుతమైన శోభను సంతరించుకుంది. తెలుగు పండుగలలో అత్యంత ప్రాధాన్యత కలిగిన బతుకమ్మ వేడుకలు రాజుల కొత్తపల్లిలో అంగరంగ వైభవంగా జరిగాయి.గ్రామమంతా పూల పరిమళాలు వెదజల్లగా, ఊరు పండుగ వాతావరణంలో మునిగిపోయింది. ఈ వేడుకల్లో ఆడబిడ్డలు, మహిళలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల చీరలు, పూల అలంకరణలతో ఆడపడుచులు ధరించిన కొత్త వస్త్రాలు, బతుకమ్మలకు అలంకరించిన వివిధ రకాల పూలు గ్రామానికి ఒక ప్రత్యేకమైన అందాన్ని తీసుకువచ్చాయి.**సంప్రదాయానికి అద్దం పట్టిన వేడుకలు** బతుకమ్మలను తీర్చిదిద్ది, వాటి చుట్టూ ఆడబిడ్డలు గుమిగూడి పాటలు పాడుతూ, బతుకమ్మ ఆటలు ఆడారు. జానపద కళారూపమైన ఈ వేడుకలు సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టినట్లుగా సాగాయి. వారి పాటల్లో తెలంగాణ సంస్కృతి, ప్రకృతి పట్ల అనురాగం, ఆనందం ప్రతిబింబించాయి.ఈ సందర్భంగా గ్రామపెద్దలు మాట్లాడుతూ, "రాజుల కొత్తపల్లిలో ఏటా జరిగే ఈ బతుకమ్మ వేడుకలు గ్రామానికే గర్వకారణం. ముఖ్యంగా ఆడబిడ్డలు ఈ పండుగకు వైభోగం తీసుకొచ్చారు" అని కొనియాడారు. బతుకమ్మ పండుగ కేవలం ఆటపాటలకే కాకుండా, మహిళల్లో ఐకమత్యాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంచడానికి దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.మొత్తంగా, రాజుల కొత్తపల్లి గ్రామంలో జరిగిన ఈ బతుకమ్మ సంబురాలు కేవలం ఒక పండుగలా కాకుండా, ఊరి ఉల్లాసానికి, ఉత్సవానికి ప్రతీకగా నిలిచాయి. ఆడపడుచుల ఆనందోత్సాహాలతో గ్రామం నలుమూలలా పండుగ వెలుగులు పరుచుకున్నాయి.

దసరా కానుక.. సమాజ సేవకులు కనుక..

- పారిశుద్ధ కార్మికులకు రూ.2 వేలు ఎమ్మెల్యే నజరానా..
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఔదార్యం..
- సొంత ఖర్చుతో నగదు చెల్లింపు..
- పారిశుద్ధ్య కార్మికుల కృతజ్ఞతాభివందనం

తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 30: నిత్యం వీధుల్లోకి బయలుదేరి.. తెల్లవారేసరికి దుర్గంధ నిర్మూలన కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే సమాజ సేవకులు పారిశుద్ధ్య కార్మికులు.. అలాంటి పారిశుధ్య కార్మికులకు నిరంతరం అండగా ఉండే షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరోసారి ఔదార్యాన్ని ప్రదర్శించారు. ప్రబాలిక పరిధిలో పనిచేసే%య% పారిశుద్ధ్య కార్మికులందరికీ రూ.2 వేల చొప్పున ఒక్కొక్కరికి దసరా నజ్రానాలు సొంతంగా అందించారు. మంగళవారం పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. 140 మంది కార్మికులందరికీ కలిపి మొత్తంగా రూ.2.80 లక్షలు ఎమ్మెల్యే అందజేశారు. మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు లేకపోతే ఆరోగ్యం అగాధంలో పడుతుందని ఆయన అన్నారు. కరోనా సమయంలో వాళ్లు గనక లేకపోతే ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయి ఉండేవని పేర్కొన్నారు. అలాంటి కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆయన స్పష్టం చేశారు. పురపాలిక కమిషనర్ సునీత, కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో దుర్గాదేవిగా అమ్మవారి దివ్యదర్శనం

- పతంజలి యోగ సెంటర్‌లో దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు
- ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన టాప్ సన్ వెంకటేష్ ఉమా దంపతులు
- ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో గంతల శివరాజ్ శరణ్య దంపతులు మరియు గంతల పృథ్వీరాజ్ హిరణ్య దంపతులు
- పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న సోమనాథ్ శ్రావణి దంపతులు
- ప్రత్యేక పూజ కార్యక్రమాలు అమ్మవారి అభిషేకం మరియు హోమంలో పాల్గొన్న గంతల నాగరాజు, గంతల నటరాజ్
- పూజా కార్యక్రమాల అనంతరం అన్న ప్రసాద వితరణ గావించిన స్థానిక ఈనాడు పాత్రికేయుడు బొబ్బిలి ప్రవీణ్
- పూజ, అభిషేకం, హోమం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పలువురు కాలనీ మహిళలు మరియు దుర్గాదేవి భక్త మహాశయులు



తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 30: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 9వ రోజు అమ్మవారు దుర్గాదేవిగా దివ్యదర్శనమీయగా దుర్గాదేవి అమ్మవారికి జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యుడు, నవరాత్రులలో అమ్మవారి కంకణదారుడు టాప్ సన్ వెంకటేష్ ఉమా దంపతులు గంతల శివరాజు శరణ్య దంపతులు, గంతల పృథ్వీరాజ్ హిరణ్య దంపతులు, గంతల నాగరాజు, గంతల నటరాజులు పాల్గొని వేద పురోహితుడు ప్రణయ్ వేద మంత్రోచ్చరణాల మధ్య మహా సంకల్పం చెప్పుకుని గౌరీ గణపతికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, మహా కలశానికి శాస్త్రోక్త విధులతో పూజలు నిర్వహించి, రాహు కేతువులు ప్రభావం చూపకుండా దుర్గాదేవి అమ్మవారి దయతో నవగ్రహలకు పూజా కార్యక్రమాలు, పంచ కళాశాలకు ప్రత్యేక పూజలతో అమ్మవారి విగ్రహానికి అభిషేక కార్యక్రమాలు అభిషేక మంత్రాలతో నిర్వహించారు. అనంతరము దంపతులందరూ హోమ కార్యక్రమంలో పాల్గొనగా వేదమంత్రోచ్చరణాల మధ్య ఘనంగా దుర్గా హోమం జరిపించారు. అనంతరము వేద పురోహితుడు పూజా కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు మరియు భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు ఇచ్చి అమ్మవారి ఆశీర్వచనం అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం స్థానిక ఈనాడు పాత్రికేయుడు బొబ్బిలి ప్రవీణ్ తన వంతు సేవగా అక్కడికి విచ్చేసిన భక్త మహాశయులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని గావించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ప్రత్యేక పూజా, అభిషేకం, హోమం కార్యక్రమాలకు విచ్చేసిన భక్త మహాశయులందరూ అమ్మవారి ప్రసాద నైవేద్యాన్ని స్వీకరించి అమ్మవారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. అధిక సంఖ్యలో కాలనీ మహిళలు, కాలనీవాసులు, అమ్మవారి భక్త మహాశయులు, దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బూర్గు కృష్ణారెడ్డి పిలుపు

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 30:యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల మండల కమిటీ సమావేశం కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు రాగిరి కిష్టయ్య అధ్యక్షతన ముఖ్య అతిథిగా కృష్ణా రెడ్డి హాజరై మాట్లాడుతూ మండలంలోనీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను పార్టీ మండల నాయకత్వం శాఖా కార్యదర్శులు పార్టీ సభ్యులు ప్రజలు అత్యధిక స్థానాలను గెలిపించాలని మండల ప్రజలను కోరుతున్నామని అన్నారు.గత 100 సంవత్సరాలు కలిగిన ఎర్ర జెండా చరిత్ర ఎర్రజెండా నాయకత్వాన అనేక ప్రజా పోరాటాలను నిర్వహించి ఐదు సంవత్సరాలు ఎంపీపీగా 25 సంవత్సరాలు సింగిల్ విండో చైర్మన్ గా నీతి నిజాయితీగా ప్రజలకు సేవ చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ కు ఉన్నదని అమరజీవి కందాల రంగారెడ్డి నాయకత్వానా చౌటుప్పల్ మండలంలో పార్టీని బలోపేతం చేసిన కందాల రంగారెడ్డి స్ఫూర్తితో పార్టీని ముందుకు తీసుకుపోవాలని సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కృష్ణారెడ్డి ప్రజలను కోరుతున్నారు.ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చేరిక సంజీవరెడ్డి,తడక మోహన్, చింతల సుదర్శన్ ,బోయ యాదయ్య, మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్, ఆదిమూలం సందీశ్వర్,పల్లె మధు కృష్ణ ,పొట్ట శ్రీనివాస్ ,బోదాస్ వెంకటేష్, జక్కిడి దేవేందర్ రెడ్డి, కొండే శ్రీశైలం ,ఎల్లమల్ల సంజీవ, మీసాల శీను, కొంతం సుశీల, చెరుకు లక్ష్మమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

అమ్మ భవాని.. లోకాలను ఏలే మా తల్లి

- ఎలికట్ట భవాని మాత దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు
- దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు
- భవాని మాత అమ్మవారి పల్లకిని ముసిన ఎమ్మెల్యే శంకర్
- లోకాలను కాచే తల్లి భవానమ్మ - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 30: లోకాలను కాచే తల్లి అమ్మలగన్న అమ్మ భవాని మాత అని ఈ దసరా సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆ తల్లి దీవెనలతో వెలుగులు నింపాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని భవాని మాత ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారి పల్లకి సేవలో పాత్రులయ్యారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవాని మాత దేవాలయంలో దేవి ఉత్సవాల సందర్భంగా జరుగుతున్న అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నాయని అమ్మవారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే కోరారు. ఆలయ అభివృద్ధి ఈ ప్రాంత ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం పర్యాటక ప్రాంతం అభివృద్ధి కోసం ప్రభుత్వం ధనవంతు కృషి చేస్తుందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడి రాజు నేతలుశ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి, కృష్ణ రెడ్డి, కె కె కృష్ణ, చంద్ర శేఖర్, సత్యనారాయణ రెడ్డి, శ్రీను నాయక్, నెహ్రూ నాయక్, సత్యనారాయణ రెడ్డి, శ్రీశైలం,శ్రీపాద్ రెడ్డి, కృపాడ్ రెడ్డి, రాజు, మాణిక్యం రాజు,బడ్డ నర్శిం మా తదితరులు పాల్గొన్నారు.

టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు ఖాజా పాషా కెపిను సన్మానించిన షాద్ నగర్ జేఏసీ నేతలు

తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 30: షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఖాజా పాషా కెపి టి డబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ తాలూకా జేఏసీ నేతలు శాలువాతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కు చెందిన సీనియర్ జర్నలిస్టు ఖాజా పాషా కేపీ ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ముమ్ముందు మరెన్నో అవకాశాలు రావాలని కోరుకుంటూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు ఫెడరేషన్ లో నాయకులు తమ వంతు బాధ్యతలను సమర్థవంతంగా నెరవేర్చి జిల్లాలోని తద్వారా రాష్ట్రంలోని జర్నలిస్టులకు అండగా నిలబడి వారి సమస్యలకు పరిష్కారం చూపాల ని సూచించారు.ఈ ప్రాంతం నుండి సమాచార సేవలు ప్రజలకు అందిస్తూ నిత్యం ప్రజల్లోనే ఉంటూ అందరికీ సహకరిస్తున్న మీడియా నేతలు ఫెడరేషన్ లో మంచి గుర్తింపు సాధించడం ఈ ప్రాంతానికి వన్నెతెచ్చిందని వారు పేర్కొన్నారు. ఖాజా పాషా కెపి ని షాద్ నగర్ తాలూకా జేఏసీ చైర్మన్ ఎం జనార్ధన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీ.కరుణాకర్, గ్రేడ్ వన్- శాఖ గ్రంథాలయ కమిటీ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్, జేఏసీ కోశాధికారి గొర్ల రాము తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

● అధికారుల పాత్ర కీలకం ● పారపాట్లకు ఆస్కారం ఇవ్వద్దు: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

తొలి అక్షరం, ములుగు, సెప్టెంబర్ 30:రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ లోకల్ బాడీ ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., స్థానిక సంస్థ ల ఎన్నికల నిర్వహణ పై ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగివుండాలని అన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఇతర వస్తువుల సీజ్ చేసిన సందర్భాలలో అన్ని బృందాలు సమన్వయం చేసుకోవాలని సూచించినారు. , జిల్లాలోని చెక్ పోస్టులలో వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బంధీగా జరిగేలా చూడాలని అన్నారు. నోడల్ అధికారులు ప్రతి రోజు రిపోర్ట్ లు నిర్ణిత ఫార్మాట్ లో సమర్పించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై అవగాహన తెచ్చుకోవాలన్నారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని.. అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో మాన్ పవర్ మేనేజ్మెంట్, బ్యాలెట్ బాక్సుల మేనేజ్మెంట్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్లైన్ %డ% కంప్లైంట్స్ రెడ్రెస్సల్, వెబ్కాస్టింగ్ తదితర విభాగాల వారీగా సంబంధిత నోడల్ అధికారులు, జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎలాంటి అంతరాయం లేకుండా జరిగేందుకు ప్రతి విభాగానికి నోడల్ అధికారులను నియమించామని, ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు.ప్రజల్లో నమ్మకాన్ని పెంచేలా ఎన్నికల నిర్వహణ జరగాలి. శాంతియుత, స్వేచ్ఛాత్మక మరియు పారదర్శక ఎన్నికలకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్పష్టం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున అందరూ పాటించాల్సిన నిబంధనలను గుర్తుచేశారు. అధికారుల తీరుపై ఎలాంటి విరోధాలు వచ్చినా, కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని హెచ్చరించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జిల్లా ప్రజలందరూ ఎన్నికల నియమావళిని పాటించి, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.ఈ సమావేశం లో డి పి ఓ దేవ్ రాజ్, సి పి ఓ ప్రకాశ్, ఆర్ టి ఓ శ్రీనివాస్, ఎల్ డి ఎం జయ ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

ఎన్నికల ప్రవర్తన నియమావళి, షెడ్యూల్ పై వివరణ.

తొలి అక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 30: వరంగల్ జిల్లా నెక్కొండ మరియు ఇతర మండల పరిధిలోనిస్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి, నామినేషన్, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు విడతల్లో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు, రెండు విడతల్లో గ్రామ పంచాయతీలకు(సర్పంచ్, వార్డు సభ్యులు)ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు. -అక్టోబర్ 23 న, మొదటి విడతలో వరంగల్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని (5, మండలాలు) గీసుగొండ, సంగెం, రాయపర్తి, పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. -అక్టోబర్ 27 తేదీన రెండవ విడతలో నర్సంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని (6 మండలాలు) చెన్నారవుపేట, దుగ్గొండి, నల్లబెల్లి, నెక్కొండ, నర్సంపేట, ఖానాపూర్ మండలాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయని అన్నారు.సర్పంచ్లు, వార్డు సభ్యులకు జిల్లాలో రెండు విడతలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో 5 మండలాలలో 157 సర్పంచ్, 1350 వార్డు మెంబర్లకు, రెండవ విడతలో 6 మండలాలలో 160 సర్పంచ్, 1404 వార్డు సభ్యులకు, ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొత్తంగా జిల్లాలోని 317 గ్రామపంచాయతీలలో 2 వేల 754 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.-సర్పంచ్ వార్డు, సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహించిన అదే రోజు ఫలితాలు వెలుపడతాయని అన్నారు. జడ్పిటిసి, ఎంపిటిసి ఓట్ల లెక్కింపు నవంబర్ 11న ఉంటుందని అన్నారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు ప్రతి మూడు, నాలుగు మండలాలకు ఒక ఆర్ఓ ను నియమిస్తున్నామని, మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. ఎన్నికల నిర్వహణకు జిల్లా కేంద్రంలోని ఏనుమాముల మార్కెట్ యార్డులోని గోడౌన్ నెంబర్ 17ఏ, 17బి, 17సి కౌంటింగ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి అర్హతలు, ధరావత్తు వివరాలు, ఎన్నికల వ్యయం, నామినేషన్ ప్రక్రియ తదితర వివరాలను గురించి అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి వివరించారు.అనంతరం పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి,, జడ్పీ సీఈవో రామిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, నోడల్ అధికారులు, బిజెపి ప్రతినిధులు బాకం హరిశంకర్, ధాన్య నాయక్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి టి.రవీందర్ రావు, బిఆర్ఎస్ ప్రతినిధి అశోక్ కుమార్, టిడిపి నుండి శ్యామ్, బీఎస్పీ నుండి నాగరాజు, వైఎస్సార్ సిపి నుండి రజనీకాంత్, ధర్మ సమాజ్ పార్టీ నుండి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.,

రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి

- లంబడా ఐక్యవేదిక (లైవ్) వరంగల్ జిల్లా అధ్యక్షుడు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్

తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 30: వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలో తాజాగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన స్థానిక సంస్థల ఎన్నికల జాబితాలో భాగంగా రిజర్వేషన్ కేటగిరీలు ప్రతి గ్రామ పంచాయతీ లోనూ మరియు మండల కేంద్రంలోనూ అస్తవ్యస్తంగా ఉన్నాయని ఆరోపించారు. జనాభా ప్రాతిపదికన బీసీ,ఎస్సీ, ఎస్టీ, ఓసి కేటగిరీలలో ఎస్టీ ప్రత్యేక గ్రామపంచాయతీలు గత ప్రభుత్వం నిర్వహించినప్పటికీ ఎస్టీ గ్రామపంచాయతీలలో కూడా ఓసి రిజర్వేషన్ ఇవ్వడంపై తండావాసు ల లో గందరగోళం నెలకొంది. గ్రామపంచాయతీ ప్రత్యేకంగా బీసీలు ఉన్న క్యాటగిరిలో ఎస్టీ మహిళలను కేటాయించడం జరిగింది . 1000 జనాభా ఉన్న ఒక గ్రామ పంచాయతీలో 200 ఓట్లు కలిగి ఉన్న ఎస్టి జనాభా ఉండి, బీసీ జనాభా 80% ఉన్నప్పటికీ గ్రామపంచాయతీకి ఎస్టీ వుమెన్ రిజర్వేషన్ కేటగిరి ఇవ్వడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. వార్డు నెంబర్లు సైతం ఎస్టి,ఎస్ సి లు బీసీ జనాభా 80% ఉన్న గ్రామపంచాయతీలో కూడా బీసీ లకు కాకుండా ఎస్టి మహిళలకు కేటాయించడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు ఒక గ్రామ పంచాయతీ తీసుకున్నట్లయితే ఎస్సీ జనాభా కి వార్డు నెంబర్ మరియు సర్పంచ్ కి కేటగిరి ఇవ్వగా ఆ గ్రామపంచాయతీలో కేవలం తల్లి మరియు కొడుకు మాత్రమే ఎస్సీ కేటగిరి కింద ఉన్నారు,అంటే సర్పంచి మరియు వార్డ్ నెంబర్ వాళ్ళ ఇద్దరికీ మాత్రమే దక్కుతుంది. ఈ విధంగా స్థానిక ఎన్నికలలో భాగంగా రిజర్వేషన్ కేటగిరిని అస్తవ్యస్తంగా ఏర్పాటు చేయడంపై ప్రజలు మరియు తండావాసులు మరియు బీసీ జనాభా గందరగోళంలో ఉంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించే విధంగా ఉన్నారు. ఇప్పటికే ప్రజలు యూరియా, అకాల వర్షంతో పత్తి పంట నష్టంతో విసిగిపోతున్న క్రమంలో గ్రామ పంచాయతీ ఎలక్షన్లు నిర్వహిస్తూ రిజర్వేషన్ కేటగిరీని ఖచ్చితమైనటువంటి క్యాటగిరిలో కేటాయించకపోవడం పై రాష్ట్ర ప్రభుత్వంపై స్థానిక గ్రామపంచాయతీల ప్రజలు నాయకులు నిప్పులు చెరుగుతున్నారు. ఇదేవిధంగా గ్రామపంచాయతీలు అస్తవ్యస్తంగా రిజర్వేషన్ కేటగిరీ గాని ఎస్టి, ఎస్సి రిజర్వేషన్లను అస్తవ్యస్తంగా కేటాయించినట్లయితే ముందు ముందు రాష్ట్ర ప్రభుత్వంలో అధికార పార్టీకి ముప్పు వాటిలో పరిస్థితి ఏర్పడుతుందని, వరంగల్ జిల్లా(లైవ్) లంబాడ ఐక్యవేదిక అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్ వాపోయారు. ఇప్పటికైనా తిరిగి రిజర్వేషన్లను సక్రమమైన పద్ధతిలో బీసీ రిజర్వేషన్ 42 / అన్నప్పటికీ బీసీ గ్రామపంచాయతీ లో ఎస్టి మహిళ రిజర్వేషన్ ఇవ్వడం ఎంతవరకు సబబు అని ఆలోచించాలని,రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎస్టీ గ్రామపంచాయతీలో ఓసి, ఓసి జనరల్ రిజర్వేషన్ కేటగిరి ఇవ్వడంపై ఎస్టీ జనాభా కూడా వాపోతున్నారు. మొత్తానికి రిజర్వేషన్లు ప్రజలను పడేసాయని స్థానిక ఎన్నికలలో అధికార ప్రభుత్వం ఏ విధంగా ఎన్నికలు నిర్వహిస్తుందో అని ప్రజలు నాయకులు వేచి చూస్తున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలి: జూలకంటి రంగారెడ్డి

తొలి అక్షరం/మిర్యాలగూడ/ సెప్టెంబర్ 30:జరుగునున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం కార్యకర్తలు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని కోరారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్రజెండాకు ప్రజలు మద్దతు నిలవాలని సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకున్నట్లైతే గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. నిరంతర ప్రజలకు అందుబాటు నుండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం నిర్వహించే ఎర్రజెండాకు ఎన్నికల్లో ప్రజలు మద్దతు నిలిచి అత్యధిక స్థానాలకు గెలిపించాలని కోరారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన రిజర్వేషన్ కేటాయింపు లో అవకతవతలు జరిగాయని, వాటిని సవరించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కార్యచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. రైతులు పడుతున్న కష్టాలను వెంటనే తీర్చాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, వినోద్ నాయక్,శశిధర్ రెడ్డి, రొండి శ్రీనివాస్, రేమిడాల పరుశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి, చౌగాని సీతారాములు, బావాండ్ల పాండు, అయూబ్, తిరుపతి రామ్మూర్తి, జటంగి సైదులు తదితరులు పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం..!

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చేగురి వేణుగోపాల్ (కట్టెల వేణు) గాంధీనగర్ కాలనీలో ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కార్యక్రమానికి హాజరైన టిడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టులు భవానీ మాత మండపం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం

తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 30: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల లో భాగంగా పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చేగురి వేణుగోపాల్ (కట్టెల వేణు) మంగళవారం పెద్ద ఎత్తున భవాని మండపం వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ స్థానిక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, జిల్లా నాయకులు లక్కాకుల రమేష్ కుమార్ నరసింహారెడ్డి తదితరు జర్నలిస్టు హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది గాంధీనగర్ కాలనీలో శరన్నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. అన్నదాన కార్యక్రమానికి హాజరై దేవీ ప్రసాదాన్నీ స్వీకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా భవాని మాత మండపంలో స్థానిక జర్నలిస్టులను ఆయన శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, జర్నలిస్టులు రాజశేఖర్ గౌడ్, శ్రీశైలం, విష్ణు, శ్రీనివాస్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగి జీవితంలో పదవి విరమణ అనేది తప్పనిసరి..

పదవిరమణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి.!

తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 30: పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు పదవి విరమణ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో పదవివిరమణ కార్యక్రమం నిర్వహించి డాక్టర్ వెంకటేశ్వరరావును సన్మానించడం జరిగినది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,,, పదవి విరమణ అనేది ప్రతి ప్రభుత్వ ఉద్యోగిజీవితంలో తప్పనిసరని,తన ఉద్యోగ జీవితంలో ఎలాంటి అవరోధం లేకుండా వీధి నిర్వహించడం జరిగిందని అన్నారు. పదవీ విరమణ తర్వాత మీ జీవితంఆనందంగా,ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.ఈ కొత్త అధ్యాయం మీకు ప్రశాంతతను,సంతోషాన్ని ఇవ్వాలని ఆశిస్తున్నాను. పదవివిరమణ కార్యక్రమానికి హాజరైన పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి,డిఆర్ఓ సంగీత, జిల్లా అధికారులు తదితరులుపాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను అభ్యర్థులను గెలిపించి మన సత్తా చాటాలి

మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు .



తొలి అక్షరం/ మిర్యాలగూడ/ సెప్టెంబర్ 30: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మిర్యాలగూడ బీఆర్ఎస్ కార్యాలయంలో దామరచర్ల మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహణ..మిర్యాలగూడ టౌన్ రెడ్డికాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయములో దామరచర్ల మండల పార్టీ కమిటి ఆధ్వర్యములో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశము నిర్వహిం చారు.. ఈ సమావేశానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హాజరై దామరచర్ల మండల, గ్రామ కమిటి కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మన బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, విభేదాలను పక్కన పెట్టి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ తెలిపారు.. ఇందుకోసం కార్యకర్తలంతా సమష్టిగా ముందుకెళ్లాల్సిన అవసరముంది.స్థానిక సంస్థల ఎన్నికలను నాయకులు, కార్యకర్తలు ఆషామాషీగా తీసుకోవద్దని, రాత్రిబవళ్లు కష్టపడి పనిచేస్తేనే మన లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మన పార్టీ గెలువకుండా కార్యకర్తలను ఇబ్బంది పెట్టడానికి కాంగ్రెస్ పార్టీ ఇబ్బందులకు గురిచేసే అవకాశమున్నదని పేర్కొన్నారు. మనమంతా ధైర్యంగా ముందుకెళ్లి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకోవల్సిన అవసరం ఉందని తెలిపారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబెట్టాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీని గెలిపించి తప్పుచేశామని ప్రజలు పశ్చాత్తాపపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీనీ సక్రమంగా అమలు చేయలేదని తెలిపారు. ముఖ్యంగా రైతులు యూరియా కోసం అల్లాడుతున్నారని ఒక్క యూరియా బస్తా కోసం రోజుల తరబడి సహకార సంఘాల ఎదుట నిలబడుతున్నారని పేర్కొన్నారు. పింఛన్లు పెంచలేదని, రుణమాఫీ చేయలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఈ అవకాశాన్ని మనం అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదన్నారు. కోర్టు ఆదేశాలతోనే ఎన్నికల నిర్వహణకు ముందుకొచ్చిందని, ఈ ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త కలిసికట్టుగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని, పంతాలకు వెళ్లకుండా పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు అన్నారు. కార్యక్రమములో దుర్గంపూడి నారాయణ రెడ్డి, బైరం సంపత్, ఎండి.యూసుఫ్, అంగోతు హతిరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, లావూరి మేగ్యా నాయక్, కటికం సైదులు రెడ్డి, దారగాని వెంకటేశ్వర్లు, సోము సైదిరెడ్డి, బాల సత్యనారాయణ, కొండారపు బ్రదర్స్, కొనకంచి సత్యనారాయణ,ధనావత్ ప్రకాష్ నాయక్, కొత్తపేట తండ శ్రీను నాయక్, రాయికింది సైదులు, గుగులోతు వీరబాబు, రాంసింగ్ నాయక్, సచిన్ నాయక్, లావూరి శ్రీను నాయక్, కేతావత్ రవి నాయక్, రవీందర్ నాయక్, కిషన్ నాయక్, బాల శంకర్, గుగులోతు సైదా నాయక్, కట్టేబోయిన నాగరాజు, ధనావత్ వీర నాయక్, తిమ్మాపూర్ రమేష్ నాయక్, సత్యనారాయణ, డ్రా నాయక్, మాతృ నాయక్, అజ్మీర లింగా నాయక్, ఆడోతు లింగా నాయక్,గోపాల్ రావు, ధీరావత్ పాచు నాయక్, రమావాత్ సైదు నాయక్, కోర్రపిడత లింగా రాజు, రమావాత్ వినోద్ నాయక్, ధీరావత్ రవి నాయక్, దారాగని సురేష్, బాష్య నాయక్,బాల నాయక్ తదితరులు ఉన్నారు..

దుర్గామాత దగ్గర హోమం కాల్చిన భక్తులు

- భక్తులకు దుర్గామాత అవతారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,సెప్టెంబరు 30:యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంపల్లెర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత దగ్గర దుర్గాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి దుర్గామాత హోమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ సభ్యులు కొడిత్యాల నరేందర్ గుప్తా మాట్లాడుతూ దుర్గామాత హోమం అనేది దుర్గాదేవిని పవిత్రమైన అగ్నిలో ఆవాహన చేసి చేసే ఒక హిందూ ఆచారం. ఇది దైవిక బలం, రక్షణ, ధైర్యం మరియు సానుకూల శక్తిని పొందడానికి,అలాగే చెడు శక్తులను ప్రతికూల ఆలోచనలను, మరియు జీవిత సమస్యలను ఎదుర్కోవడానికి సహాయపడుతుంది.ఈ హోమం శారీరక,మానసిక బలాన్ని పెంచి, ధర్మ మార్గాన్ని చూపెడుతుంది అని అన్నారు.ధర్మాన్ని రక్షించేది, చెడును సంహరించేది సద్గుణాలను అలంకరించేది, భక్తులకు ధైర్యం ప్రసాదించేది దుర్గామాతే అన్న సందేశాన్ని ఈ నవరాత్రి ఉత్సవాలు ప్రతిధ్వనిస్తున్నాయి.ప్రతిరోజూ కొత్త అలంకారంలో దర్శనమిస్తూ దుర్గామాత భక్తుల హృదయాలలో ఆధ్యాత్మిక జ్యోతి వెలిగిస్తుండటం ఈ శరన్నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక మహిమను తీసుకొచ్చింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు సోలిపురం మల్లారెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ తండ నర్సింహా,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ నల్లారెడ్డి,రమేష్, ఉప్పలయ్య,రవికుమార్, మంజుల,లత, సంధ్య శ్రీలత, మల్లిశ్వరి,భవానిమాత స్వాములు మతాలు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే వికాసం: ప్రణీతమ్ సుహాస్ ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 30: విద్యతోనే వికాసం సాధించి సమాజంలో ఉన్నత స్థాయిలో నిలబెడుతుందని వక్తలు అన్నారు. జిల్లా కేంద్రానికి చెందిన ఎకనామిక్స్ లెక్చరర్ బొడ్డుపల్లి శ్రీనివాస్ మాధురి దంపతుల కుమారుడు మెడికల్ లో సీటు సాధించిన బొడ్డుపల్లి ప్రణీతమ్ సుహాస్ ను వారి తండ్రి బొడ్డుపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి కుటుంబ పెద్దగా ఎల్లప్పుడూ వారికి అండగా ఉండే లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం ను వారి కుటుంబ ఆత్మీయులు ఘనంగా సత్కరించారు. కృషి, పట్టుదలతో వైద్యరంగంలో అడుగు పెట్టిన ప్రణీతమ్ సుహాస్ విజయాన్ని గుర్తించి ఆత్మీయ కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు సత్కార చేసిన ఆత్మీయులు జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కామ సంజీవ రావు, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాలబిందెల మల్లయ్య, మరిపెడ ఆత్మ కమిటీ చైర్మన్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, ఏ బి ఎస్ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కాంగ్రెస్ నాయకులు ఇనుగుర్తి సుధాకర్, ఎల్ఐసి ఏజెంట్ తీగల రాజేందర్, మెడికల్ రవి, తులసి గిఫ్ట్ సెంటర్ పరంధామయ్య తథితరులు మాట్లాడుతూ బొడ్డుపల్లి ప్రణీతమ్ సుహాస్ సాధించిన ఈ విజయం కుటుంబానికి మాత్రమే కాకుండా యువతకు గౌరవం తీసుకొచ్చింది. తల్లిదండ్రులైన ఎకనామిక్స్ లెక్చరర్ బొడ్డుపల్లి శ్రీనివాస్, మాధురి దంపతుల ప్రోత్సాహం, ఆశీర్వాదం, గురువుల మార్గదర్శనం, ప్రణీతమ్ సుహాస్ క్రమశిక్షణ కలిసివచ్చాయి. కుటుంబ పెద్దగా లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం అండగా భవిష్యత్తులో ఒక ప్రతిభావంతమైన వైద్యుడిగా ఎదిగి ప్రణీతమ్ సుహాస్ సమాజానికి సేవ చేస్తాడని విశ్వసిస్తున్నాం అని తెలిపారు.ఈ సందర్భంగా బొడ్డుపల్లి ప్రణీతమ్ సుహాస్ ను శాలువాతో సత్కరించి, మిఠాయి తినిపించి,అభినందించారు. విద్యా రంగంలో ఇలాగే మరిన్ని ఉన్నత విజయాలను సాధించాలని అందరూ ఆకాంక్షించారు.బొడ్డుపల్లి ప్రణీతమ్ సుహాస్ విజయం యువత కు ప్రేరణగా నిలుస్తూ, కృషి చేస్తే కలలు నిజమవుతాయని మరోసారి రుజువు చేసిందని అన్నారు.

తొర్రూరును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- మున్సిపల్ కమిషనర్ వి.శ్యాంసుందర్ అభివృద్ధి ప్రణాళిక వెల్లడి
- కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి సాంబ పస్తం
- లక్ష్య సాధనలో ప్రజల భాగస్వామ్యం ముఖ్యం
- పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత స్వచ్ఛ తొర్రూరు దిశగా అడుగులు
- మెరుగైన మౌలిక సదుపాయాలు రోడ్లు, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి
- పట్టణ సుందరీకరణ గ్రీనరీ,కూడళ్ల అభివృద్ధి
- ప్రజా సమస్యల సత్వర పరిష్కారం
- పౌరుల సహకారంతోనే సంపూర్ణ అభివృద్ధి

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూరు ప్రతినిధి(పస్తం సాంబ),సెప్టెంబర్30: తొర్రూరు మున్సిపాలిటీని అన్ని విధాలా ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ వి.శ్యాంసుందర్ స్పష్టం చేశారు.తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో,తొర్రూరు ప్రతినిధి పస్తం సాంబ మర్యాదపూర్వకంగా కమిషనర్‌ను కలిసిన సందర్భంగా ఆయన మున్సిపాలిటీ అభివృద్ధి ప్రణాళికను వివరించారు. పట్టణ ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ లక్ష్యాన్ని చేరుకుంటానని ఆయన పేర్కొన్నారు.మున్సిపాలిటీలో పౌరులకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు, మౌలిక వసతులను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని కమిషనర్ తెలిపారు.ముఖ్యంగా తాను దృష్టి సారించే అంశాలను ఈ విధంగా వెల్లడించారు: **ప్రధానంగా దృష్టి సారించే అంశాలు:పారిశుద్ధ్యం:** పట్టణాన్ని స్వచ్ఛ తొర్రూరుగా మార్చేందుకు ప్రాధాన్యత ఇస్తామని,ప్రతి వార్డులో చెత్త సేకరణ, తరలింపు ప్రక్రియను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు.అలాగే, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి, మురుగునీటి సమస్య లేకుండా చూస్తామన్నారు. **మౌలిక సదుపాయాలు:** రోడ్లు, తాగునీటి సరఫరా విషయంలో నాణ్యతకు పెద్ద పీట వేస్తామని కమిషనర్ చెప్పారు.వీలైనంత త్వరగా అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్ల పనులను పూర్తి చేసి, ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. **పట్టణ సుందరీకరణ:** పట్టణంలో గ్రీనరీని పెంచడం, ప్రధాన కూడళ్లను సుందరీకరించడం పై దృష్టి పెడతామన్నారు.ప్రజల కోసం ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించేందుకు పార్కులు, పబ్లిక్ స్థలాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. **ప్రజా సమస్యల పరిష్కారం:** ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా పారదర్శక మైన, వేగవంతమైన పాలన అందిస్తామని కమిషనర్ పేర్కొన్నారు.పౌరుల నుంచి వచ్చే వినతులను, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కేవలం ప్రభుత్వంతోనో, అధికారులతోనో అయ్యేది కాదని, ప్రతి పౌరుడూ బాధ్యతగా వ్యవహరించి, మున్సిపల్ నిబంధనలు పాటించినప్పుడే ఆశించిన అభివృద్ధిని సాధించగలమని కమిషనర్ వి.శ్యాంసుందర్ అభిప్రాయపడ్డారు. తొర్రూరును సర్వాంగ సుందరమైన, అన్ని హంగులు ఉన్న మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు.

దుర్గామాత సన్నిధిలో కాలనీ మహిళలచే అన్నప్రసాద వితరణ కార్యక్రమం

తొలి అక్షరం/రామన్నపేట,సెప్టెంబర్ 30 : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని బోగారం గ్రామంలోశివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శ్రీ భవానిమాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజున శ్రీ త్రిశక్తి స్వరూపిణి దుర్గాదేవి అమ్మవారు ప్రత్యక్ష రూపంలో పూజలు స్వీకరించారు. గ్రామంలోని మహిళలు అమ్మవారికి వడి బియ్యం పోసి నూతన వస్త్రాలు సమర్పించారు. సాయంకాల సమయంలో పురవీధుల గుండా భక్తుల భజన కార్యక్రమాలతో దుర్గామాత ఊరేగింపు శావా కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా గ్రామ ప్రజల మీద కురిపిస్తూ,పాడిపంటలతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో,జీవించాలని పురోహితునిచే పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీ మహిళలచే దుర్గామాత సన్నిధిలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నవదుర్గల స్వరూపాలలో దేవి శరన్నవరాత్రులు

అమ్మవారి భక్తులకు పులిహోర ప్రసాదం పంపిణీ గావించిన తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 30: సకల ప్రాణికోటి యందు చైతన్యవంతమైన శక్తి స్వరూపమే ఆ జగన్మాత అని, నవరాత్రి ఉత్సవాలలో నవదుర్గలుగా ఒక్కొక్క రాక్షసుడిని వధిస్తూ, నవదుర్గల రూపాలలో పూజలు అందుకోవడమే దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల మహత్యం అని కేశంపేట మండల మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. పతంజలి యోగా సెంటర్లో మొట్ట మొదటిసారిగా నెలకొల్పిన శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో దుర్గాదేవి రూపంలో అలంకృతమై ఉన్న అమ్మవారిని కేశంపేట మండల మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డిని అమ్మవారి కండువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల శుభ సందర్భంగా తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఈరోజు పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అనంతరం అక్కడి కాలనీ మహిళలు ఆడుతున్న బతుకమ్మ వేడుకలో విశాలా శ్రవణ్ రెడ్డి పాల్గొని వారితోపాటు కొద్దిసేపు బతుకమ్మ ఆడి కాలనీ మహిళలను ఉత్సాహపరుస్తూ సంతోషించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలతో పాటు కాలనీవాసులు దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ

తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 30:రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ ఆడపడుచులంతా గౌరమ్మ తల్లిని పూజిస్తూ ఆటపాటలతో పోయిరా గౌరమ్మ పోయిరావమ్మా అని పాటలు పాడుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో భక్తిశద్ధలతో గౌరమ్మ తల్లిని పూజించినారు